



మా కలం - సామాన్యుడి బలం

# నంది

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

పత్రిక



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను

తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి,

సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి

ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్ : 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 191 | సోమవారం 07-07-2025 | పేజీలు : 12 | వెల-3


# రెవెన్యూ మాయాజాలం

**175 ఎన్నికల డీటీ పోస్టులపైనా దొంగాటే.. తాత్కాలిక పోస్టులను పర్మినెంట్ చేస్తామంటూ ప్రతిపాదన**

**ఈసీ, జీఏడీ కుదరదని తేల్చినా.. మళ్లీ మళ్లీ అదే పాట**






# కళాశాలలో ఫీజుల దోపిడీ..!

## పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు

**జిల్లాలో 161 ప్రైవేటు, కార్పొరేట్ ఇంటర్ కళాశాలలు.**

**అనధికారికంగా హాస్టళ్ల నిర్వహణ**

**ఇరుకైన గదులు, వసతులు లేక ఇబ్బందులు**

ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల్లో యాజమాన్యాల దోపిడీకి అధికారులు గేట్లు ఎత్తేశారు. కళాశాల హాస్టళ్లకు అనుమతులు లేకపోయినా కోట్లాది రూపాయల దోపిడీకి అవి చిరునామాగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 161 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో హాస్టళ్ల నిర్వహణకు సంబంధించి అనుమతులు లేవు. కాలేజీ , హాస్టల్ ఫీజులతో కలిపి ఏడాదికి ఒక్కో విద్యార్థి నుంచి రూ. 80వేలు నుంచి రూ. 2 లక్షల వరకు యాజమాన్యాలు వసూళ్లు చేస్తున్నాయి. అయితే ఇంటర్ బోర్డుకు మాత్రం ఎలాంటి ఫీజులు చెల్లించకుండా అధికారులతో మాట్లాడుకొని సరిపుచ్చుతున్నారు.

**కోర్సుల పేర్లు చెప్పి..** జిల్లాలోని ఇంటర్ కళాశాలలో సీట్లు వ్యాపారం జోరుగా సాగుతుంది. కళాశాలల్లో గ్రూపులను బట్టి భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలో స్పార్క్, ఎన్-20, ఏసీ, ఐఐటీ, నీట్, జేఈఈ వంటి కోర్సుల పేర్లు చెప్పి భారీ మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. ఈ కళాశాల హాస్టళ్లకు అనుమతులు లేవు. హాస్టళ్లను నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. హాస్టల్ ఫీజు కాకుండా ప్రాక్టికల్, ల్యాబ్స్, లైబ్రరీ ఫీజులు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేటు

-మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు



రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఎరువుల కరవు కూడా వచ్చిందని ఆరోపణ

1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటుకు కారణమేంటని ప్రశ్న

రూ. 266 యూరియా బస్తా ధం రూ. 325కి ఎలా పెరిగిందని నిలదీత

ఎరువుల కృత్రిమ కొరతపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్

# భూ దందా



మొన్న మధురవాడ, ఇప్పుడు కోటనరవ

జీవీఎంసీ 88వ వార్డు పరిధిలో ఓపెన్‌స్పేస్ ధారాదత్తం

వైసీపీ హయాంలో ప్రతిపాదన

కూటమి హయాంలో ఆమోదం

ఈడబ్ల్యూఎస్ లేఅవుట్ వెనుక 12 ఎకరాల భూమి

అందులో లేఅవుట్ వేసేందుకు కూటమి నేత ప్రణాళిక

ఆ భూమికి రోడ్డు సదుపాయం లేకపోవడంతో తక్కువ ధరకు రైతుల నుంచి కొనుగోలుకు ఒప్పందం

ఆ భూమి ముందున్న ఓపెన్‌స్పేస్‌లో 180 గజాలు తమకు ఇస్తే తమ భూమిలో అంతేభూమిని జీవీఎంసీకి బదలాయిస్తామంటూ రైతు ద్వారా దరఖాస్తు

ఈ ఏడాది మార్చిలో భూ మార్పిడికి ప్రభుత్వం అనుమతి

వివరాలు 2లో

# బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ



ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు

ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్

గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం

మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ

# రెవెన్యూ మాయాజాలం

మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి భూసమస్యలకు పరిష్కారం చూపాల్సిన రెవెన్యూ శాఖ అందుకు భిన్నమైన దారిలో నడుస్తోంది. జగన్ ప్రభుత్వంలో అడ్డగోలుగా స ృష్టించిన 300 డీటీ పోస్టులను రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం బెడిసికొట్టడంతో.. ఎన్నికల కమిషన్ పరిధిలోని 175 డీటీ పోస్టులను (డిప్యుటేషన్‌పై నియమించేవి) పర్మినెంట్ చేస్తామంటోంది. ఆ 300 పోస్టుల్లో వీటిని చూపించే ప్రయత్నం చేస్తోంది. అవి తాత్కాలిక పోస్టులేనని.. వాటిని శాశ్వత పోస్టుల జాబితాలో చేర్చడం కుదరదని, వాటికి పదోన్నతులు కూడా వర్తించవని సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ), ఎన్నికల కమిషన్ (ఈసీ) ఇప్పటికే పలుమార్లు తేల్చిచెప్పినా వినిపించుకోవడం లేదు. దరిమిలా ఈ మొత్తం పరిణామాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు భూ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఒక్కసారి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తేనే 5 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు మండలాల్లో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్(డీటీ)లు తగినంత మంది లేరు. 697 తహశీల్దార్ పోస్టులకు 470 రెగ్యులర్ అధికారులే ఉన్నారు. మిగిలినవాటికి ఇన్‌చార్జులే దిక్కు. డీటీల పరిస్థితీ ఇంతే. మండల కార్యాలయాల్లోని ఉద్యోగ ఖాళీల భర్తీ, పదోన్నతుల అంశంలో నెలకొన్న ప్రతిష్టంభన, న్యాయపరమైన సమస్యలను పట్టించుకోకుండా.. వాటికి ఓ పరిష్కారం చూపకుండా.. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం లేని ఎన్నికల డీటీ పోస్టుల రెగ్యులరైజేషన్ గురించి రెవెన్యూ శాఖ పరుగులు తీస్తోంది. రాష్ట్రంలో 2019 ఎన్నికలకు ముందు.. ఎన్నికల విధుల కోసం 175 ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఇది కేవలం ఎన్నికల నిర్వహణ కోసమేనని, డిప్యుటేషన్‌పైనే వీటిని భర్తీచేయాలని అప్పటి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) గోపాలక ృష? ద్వివేది ఉత్తర్వులు (జీవో 12) జారీ చేశారు. ఈ పోస్టుల కాలపరిమితి 2024 మార్చిలో ముగిసిపోయింది. దీంతో మరో ఏడాదిపాటు అంటే 2025 మార్చి వరకు వాటి కాలపరిమితిని ఆర్థిక శాఖ పొడిగించింది. నిజానికి ఈ పోస్టులను క్రమబద్ధీకరించాలని ఈ శాఖను ఓ ఉద్యోగ సంఘం నాయకుడు కోరగా.. తిరస్కరించింది. ఈ 175 పోస్టులు తాత్కాలికమేనని, వాటిని శాశ్వత పోస్టుల జాబితాలో చూపలేమని ఉత్తర్వులో పేర్కొంది. ఎన్నికల డీటీ పోస్టులకు 50 శాతం కేంద్రం, మరో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తాయని.. ఈ పోస్టుల అవసరం తీరిన తర్వాత డిప్యుటేషన్లు రద్దయిపోతాయని కూడా తేల్చిచెప్పింది. తదనుగుణంగా ఈ డిప్యూటీ తహశీల్దార్ల ఉద్యోగాల తాజా గడువు ముగిసిపోయింది. ఇప్పుడు మరో 9 నెలలు పొడిగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. రానున్న స్థానిక ఎన్నికల ద ృష్ట్యా పొడిగించే అవకాశముంది. అయితే వీటిని పర్మినెంట్ చేయాలని రెవెన్యూ శాఖ గత ఏడాదిలోనే ప్రతిపాదన పంపింది. ఈసీ, జీఏడీ రెండూ తిరస్కరించాయి. దీంతో పర్మినెంట్ చేసే అవకాశం ఇక లేదని తేలిపోయింది.

**..అదే జరిగితే ఆ అక్రమాలను ఆమోదించినట్లే..!** జగన్ ప్రభుత్వంలో ఓ అధికారి తన స్వార్థం కోసం 300 డీటీ పోస్టులను స ృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులను శాశ్వత ఉద్యోగాల జాబితాలో చూపాలన్న ప్రయత్నాలను జీఏడీ, ఆర్థిక శాఖ అడ్డుకున్నాయి. దీంతో దొడ్డిదారిన ఆ పోస్టులను మరో రూపంలో రెగ్యులరైజ్ చేయించేందుకు రెవెన్యూ శాఖ ఎత్తులు వేస్తోంది. ఎన్నికల కమిషన్ వద్ద డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న 175 మంది డీటీలను ఈ పర్మినెంట్ ఉద్యోగాల జాబితాలో చూపించి.. వారికిచ్చిన అడహాక్ పదోన్నతులను రెగ్యులరైజ్ చేయాలని చూస్తోంది. గతంలో రెవెన్యూ శాఖ 2023లో ఒకసారి, గత ఏడాది సాధారణ ఎన్నికలకు ముందు మరోసారి ఇలాంటి ప్రయత్నాలే చేసింది. అయితే ఆ 175 డీటీ పోస్టులు రెగ్యులర్ ఉద్యోగాలు కావని.. డిప్యుటేషన్‌పై తీసుకున్న తాత్కాలిక పోస్టులని.. వాటిని శాశ్వత ప్రాతిపదికన చూడలేమని ఎన్నికల కమిషన్, జీఏడీ 2024 ఏప్రిల్‌లోనే స్పష్టం చేశాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లోనూ పునరుద్ఘాటించాయి. అయినా రెవెన్యూశాఖ మళ్లీ అదే ప్రయత్నం చేస్తోంది. ఒకవైపున 9 నెలల పాటు ఆ పోస్టుల పొడిగింపు కోరుతూ.. మరోవైపు వాటిని శాశ్వత ఉద్యోగాలుగా చూడాలని ఫైళ్లు పంపింది. ఒకవేళ ఈ పోస్టులను కూడా జగన్ ప్రభుత్వం లో అడ్డగోలుగా స ృష్టించిన 300 జాబితాలో భాగంగా చూసి రెగ్యులరైజ్ చేస్తే.. రెవెన్యూశాఖ లేదా జీఏడీ ఆధ్వర్యంలోని ఈసీ జీతాలివ్వాల్సి ఉంటుంది. అదీగాక జగన్ ప్రభుత్వం స ృష్టించిన 300 పోస్టుల్లో వాటిని కలిపితే.. ఆనాడు జరిగిన అక్రమాలను ఆమోదించినట్లవుతుందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. జీఏడీ, ఆర్థికశాఖ పదే పదే తిరస్కరిస్తున్నా దొడ్డిదారిలో ఫైళ్లు పంపడం వెనుక గతం లో రెవెన్యూలో పనిచేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారితో పాటు ఒక ఉద్యోగ సంఘం నేత పాత్ర ఉందని ఆ శాఖలో చర్చ జరుగుతోంది.

## ఓపెన్‌గా భూ దందా

విశాఖలో పార్కులు /ఓపెన్‌స్పేస్‌లను గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేస్తున్నారు. వాటి వెనుక భూములు కలిగి వున్నవారు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా పైరవీలు చేసుకుని విలువైన జీవీఎంసీ భూమిని చేజిక్కించుకుంటున్నారు. తద్వారా రహదారి సదుపాయం లేక నిరుపయోగంగా ఉన్న తమ భూములకు విలువ పెంచుకుని భారీగా లబ్ధిపొందుతున్నారు. మధురవాడ జోన్–2 బటర్‌ఫ్లై పార్కులోని 489 గజాల జీవీఎంసీ స్థలాన్ని ప్రైవేటువ్యక్తికి బదలాయించిన విషయం ఇటీవల బయటపడగా, తాజాగా 88వ వార్డు పరిధిలో జీవీఎంసీకి చెందిన ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాలను ప్రైవేటు భూమికి రహదారి నిర్మాణం నిమిత్తం బదలాయించిన విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక కూడా కూటమికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి చక్రం తిప్పారని ప్రచారం జరుగుతోంది. జీవీఎంసీ జోన్–6 పరిధి కోటనరవలో సర్వే నంబరు 10–9బిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోసం 1981లో లేఅవుట్ వేశారు. లేఅవుట్‌లోని ప్లాట్లన్నింటిలోనూ భవన నిర్మాణాలు జరిగిపోయాయి. లేఅవుట్ మధ్య కోటనరవ నుంచి షీలానగర్ వెళ్లే రోడ్డు ఉంది. ఆ రోడ్డును ఆనుకుని సుమారు 450 గజాలను ఓపెన్‌స్పేస్ కింద విడిచిపెట్టారు. ఆ స్థలం ఇప్పటికీ ఖాళీగానే ఉంది. అందులో ఆక్రమణలు జరగడంతో పెందుర్తి తహశీల్దార్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. ఇదిలావుండగా లేఅవుట్‌కు ఉత్తరం వైపు సుమారు 20 ఎకరాల వ్యవసాయభూమి ఉంది. రైతులు ఆ భూముల్లోకి వెళ్లాలంటే ఓపెన్‌స్పేస్‌కు తూర్పు వైపున గల ఇళ్ల కోసం నిర్మించిన పది అడుగుల రహదారి ఒక్కటే మార్గం. ఈడబ్ల్యూఎస్ లేఅవుట్‌తోపాటు నరవ–షీలానగర్ రోడ్డును ఆనుకుని ఉన్న స్థలాలన్నీ అభివ ృద్ధి చెందాయి. లేఅవుట్‌కు ఉత్తరభాగంలో ఉన్న వ్యవసాయ భూములు కూడా నివాసాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఖాళీగా ఉండిపోయాయి. లేఅవుట్‌లో ఓపెన్‌స్పేస్‌గా కేటాయించిన స్థలంలో కొంతభూమిని తీసుకుని ప్రస్తుతం ఉన్న పది అడుగుల రోడ్డును 40 అడుగులకు విస్తరిస్తే వ్యవసాయ భూముల్లో బహుళ అంతస్థుల భవనాల నిర్మాణానికి అవకాశం కలుగుతుంది.

**వైసీపీ నేతతో వ్యవహారం** ఈ విషయాన్ని గుర్తించిన ఓ టీడీపీ నేత ...రైతుల భూములపై కన్నేశారు. కానీ అప్పటికి వైసీపీ అధికారంలో ఉంది. దాంతో వైసీపీకి చెందిన నేత ద్వారా వ్యవహారం నడిపించారు. లేఅవుట్ ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాల స్థలాన్ని ఈడబ్ల్యూఎస్ లేవుట్‌లోని పది అడుగుల రోడ్డు విస్తరణకు కేటాయిస్తే, వెనుక భూములకు రోడ్డు సదుపాయం కలుగుతుందని, ప్రతిగా 180 గజాల భూమిని మిగిలిన ఓపెన్‌స్పేస్‌కు కలిసేలా ఇస్తామం టూ మళ్ల రమణ అనే వ్యక్తితో 2023 జూన్ 19న జీవీఎంసీకి దరఖాస్తు చేయించారు. దీనిపై తనకు సన్నిహితుడైన వైసీపీ నేత ద్వారా జీవీఎంసీ అధికారులపై ఒత్తిడి చేసి, ప్రతిపాదనను కౌన్సిల్‌లో చర్చకు పెట్టకుండా అడ్డదారిలో ముందస్తు ఆమోదం పొంచి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. అయితే ఎన్నికల హడావిడి మొదలవ్వడంతో ఆ ప్రతిపాదన ఆగిపోయింది. తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రతిపాదనను ఆమోదింపజేసే బాధ్యతను కూటమి నేత తీసుకున్నారు. పలుమార్లు సంబంధిత శాఖల అధికారులపై ఒత్తిడి చేయడంతో ఈ ఏడాది మార్చి ఐదున ఓపెన్‌స్పేస్‌లోని 180 గజాల స్థలాన్ని లేఅవుట్ వెనుక ఉన్న రైతుల భూముల్లో లేఅవుట్ వేసుకోవడానికి వీలుగా కేటాయించడంతోపాటు రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసేలా ఆదే శిస్తూ జీవీఎంసీకి మెమో జారీచేసింది. ఇందులో లొసుగులున్నాయనే భావనతో నాడు జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ ఎంన్‌హరేంధిరప్రసాద్ జాప్యం చేయడంతో భూ బదలాయింపు ప్రక్రియ పూర్తికాలేదు. మధురవాడ జోన్–2 ఆరో వార్డు పరిధి బటర్‌ఫ్లై పార్కులోని 489 గజాల స్థలాన్ని వెనుకవున్న ప్రైవేటు వ్యక్తుల భూమికి బదలాయించినవిషయం 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోటనరవలోని ఈడబ్ల్యూఎస్ లేఅవుట్‌లోని ఓపెన్‌స్పేస్‌ను కూడా అదే మాదిరిగా ప్రైవేటు వ్యక్తుల భూమికి బదలాయించారంటూ పలువురు 'ఆ్ంర?ధజ్యోతి'కి సమాచారం ఇచ్చారు. దీనిపై టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద ఆరా తీయగా ఏపీఎంఆర్‌యూడీఏ చట్టం–2016లోని సెక్షన్ 93 ప్రకారం జీవీఎంసీ భూమిని ప్రైవేటు భూమికి బదులుగా మార్పిడి చేసుకునే వెసులుబాటు ఉందని, దాని ప్రకారమే తాము ముందుకువెళ్లామని వివరణ ఇవ్వడం విశేషం.

# ఫీజుల దోపిడీ..!

కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు గుంజుతున్నా పట్టించుకునే వారే లేరు.

సౌకర్యాలు అంతంత మాత్రమే కళాశాల హాస్టళ్లలో సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే. ఇరుకైన గాలి, వెలుతురు లేని గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఉంచుతున్నారు. 100 మంది సామర్థ్యం గల భవనంలో 500 మందికి పైగా విద్యార్థులు ఉంటు న్నారు. సరిపడు స్నానపు గదులు, మరుగుదొడ్లు ఉండవు. విద్యార్థులు తమ అవసరాలను తీర్చుకునేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి.

**నిబంధనలకు తూట్లు** ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం కళాశాలకు ఆట, వాహనాల పార్కింగ్ స్థలాలు, అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ ఉండాలి. బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్డి, స్నానపు గదులు ఉండాలి. ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు ఉండాలి. వీటితో పాటు సైన్స్ విభాగానికి సంబంధించి రెండు వేల చదరపు అడుగులు, ఆర్ట్స్ విభాగానికి సంబంధించి 1200 చదరపు గదులు ఆటస్థలం ఉండాలి. ఇవి ఎక్కడా అమలు కావడం లేదు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి అంతా ఒకే అంటూ కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇస్తున్నారు.

**ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు..** ప్రైవేట్ జూనియర్ కళాశాల వసతిగ ృహాలకు ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి ఇవ్వడం లేదు. గతంలో 2014 సంవత్సరం కంటే ముందు ఉండేది. ప్రస్తుతం మున్సిపాలిటీ లేదా నగరపాలక సంస్థ నుంచి కళాశాలల యజమాన్యాలు అనుమతి పొందుతున్నాయి. ఈ విషయాన్ని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లాం. తాము భవనానికి మాత్రమే అనుమతి ఇస్తామని ఆయన చెప్పారు. హాస్టల్ నిర్వహణకు ఎవరు అనుమతి ఇస్తారో స్పష్టత కొరవడింది.

**సురేష్ బాబు, డీఐఈవో, కర్నూలు జిల్లా**

**హాస్టళ్లను మూసివేయాలి** జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో అనుమతులు లేని హాస్టళ్లను మూసివేయాలి. సౌకర్యాలు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

**నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**హాస్టళ్లు చాలా అధ్వానం** ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల హాస్టళ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడు స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. గాలి వెలుతురు కూడా ఉండదు. విద్యార్థులు చీకట్లో మగ్గుతున్నా యాజమాన్యాలకు పట్టడం లేదు.

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 325కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కొంతమంది కావాలనే క ృత్రిమ కొరతను స ృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో తేల్చేందుకు తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే ద ృష్టి సారించాలని కేటీఆర్ అన్నారు.

## బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ

శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**నెట్‌వర్క్ లేని ఫోన్ల వంటివి...!** సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%) వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. "20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం" అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. "సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల" వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.

**80 ఏళ్లుగా అప్‌డేట్ లేని వ్యవస్థలు** ప్రతి వారం క ృత్రిమ మేధ (%ూ×%) వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔొ%), బహుళపాక్షిక అభివ ృద్ధి బ్యాంకులు (%వీణదీం%) వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

## బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

ఐదువేల క్యూసెక్కులు మద్రాస్ కాలువకు 1000 క్యూసెక్కులు కేసి కెనాల్ కు వదిలిన ఎమ్మెల్యేలు వరుణ దేవుడు కరుణించి గత సంవత్సరం కంటే ఇరవై ఒక్క రోజులు ముందుగానే పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్. ద్వారా రైతులకు నీరు అందిస్తున్నాం. రైతులు కూడా సకాలంలో పంటలు వేసుకుని నీటిని వ ృధా కాకుండా చేయాలి. సకాలంలో పంటలు వేసుకొని మంచి దిగుబడి సాధించాలి. చివర్లో పంటలు వేసుకుంటే రైతులు నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైల జలాశయం గేటు లీకేజీ పై స్పందించన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వరద ప్రవాహం భారీగా వచ్చినప్పుడు గేట్ల లీకేజీ సర్వసాధారణం లీకేజ్ వల్ల శ్రీశైల డాం కు ఎటువంటి ప్రమాదం లేదు గేట్లకు ఏదైనా ప్రమాదం ఉంటే వెంటనే ప్రమాదాన్ని నివారించే టెక్నాలజీ, ఇంజనీర్లు మన వద్ద ఉన్నారు %మీూ% బుడ్డా రాజశేఖరరెడ్డి

## జయశంకర్ వర్సిటీలో చెట్ల తొలగింపుపై దుమారం.. క్లారిటీ ఇచ్చిన అధికారులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న కార్యక్రమానికి కొద్ది గంటల ముందు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో చెట్లను నరికివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. వన మహోత్సవం కోసం కొత్త మొక్కలు నాటడానికి ఉన్న చెట్లను కూల్చివేయడమేమిటని విద్యార్థులు ప్రశ్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగింది. అయితే, ఈ ఆరోపణలపై యూనివర్సిటీ అధికారులు స్పష్టతనిచ్చారు. శనివారం రాత్రి భారీ యంత్రాలతో క్యాంపస్‌లోని చెట్లను తొలగించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం జరగనుండగా, ఇలా చెట్లను కూల్చివేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన యూనివర్సిటీ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టిపారేశారు. పర్యావరణానికి హాని కలిగించే చెట్లను మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వివరించారు. క్యాంపస్‌లోని 150 ఎకరాల్లో ఉన్న సుబాబుల్, యూకలిప్టస్ చెట్లు భూగర్భజలాలను విపరీతంగా తగ్గించి, నేల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వీసీ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా!!అసత్యపు ఆరోపణలతో, అబద్ధపు ప్రచారాలతో ఏమి చేయులేరు

**కోగిల మహేష్**
**(తెలంగాణ రాష్ట దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు)**

**ములుగు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) జులై 6:** దళిత బంధు ఇప్పిస్తానని లక్షల రూపాయలు నేను తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ...నేను సవాలు చేస్తున్న ఏ ఒక్క దళిత బిడ్డ దగ్గర కనీసం సింగిల్ టీ కోసం డబ్బులు తీసుకున్నానని నిరూపిస్తే ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ముక్కు నేలకు రాస్తా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా!!అసత్యపు ఆరోపణలతో, అబద్ధపు ప్రచారాలతో నా యొక్క ప్రతిష్టను దిగజార్చాలని మీరు చేసే ప్రయత్నాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు....

**మీరెన్ని కుట్రలు చేసిన నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు** ప్రతిపక్ష నాయకుడిగా మీయొక్క తప్పులను ప్రశ్నిస్తున్నానని, ప్రజల తరఫున పోరాడుతున్నానని జీరి?ంచుకోలేక బురదల్లే ప్రయత్నం మీరు చేస్తున్నారు రెండో విడత దళిత బంధు జాబితాలో మీ పేర్లు పెడతామని దళిత బంధు పథకం ఇప్పిస్తామని అమాయకపు దళితుల దగ్గర జిల్లాలో కోట్లాది రూపాయలు వసూలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల జాబితా మా దగ్గర ఉంది. ..త్వరలోనే సమయం ఇస్తే మంత్రి కి అందజేస్తాం మీరు ఎన్ని ఆధారాలు లేని అబద్ధపు నిందలు వేసిన నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా! ! చిత్తశుద్ధి ఉంటే రెండో విడత దళిత బంధు నిధులు జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఇప్పటికీ ఉన్నాయి ...వాటిని ఇప్పించి దళితుల న్యాయం చేసే విధంగా మాట్లాడండి. ... ఎన్నికల మేనిఫెస్టోలో దళితుల ఓట్లు దండుకోవడానికి అంబేద్కర్ అభయ హస్తం పథకం పెడతామని ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు అందజేస్తామని దళితుల ఓట్లు దండుకొని ప్రభుత్వంలోకి వచ్చి 18 నెలలైనా ఆ పథకం ఊసే లేకుండా చేస్తూ దళితుల నోట్లో మన్ను కొట్టిన మీరు ఈరోజు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు రాష్ట్రంలో లక్ష మంది దళిత బిడ్డల కుటుంబాలకు న్యాయం జరగాలని గత 16 నెలలుగా జేబులో రూపాయి రూపాయి పోగేసుకొని రాష్ట్రమంతా తిరుగుతూ పోరాటం చేస్తుంటే దళిత జాతిలో



పుట్టి మమ్మల్ని విమర్శించడం మీయొక్క విజ్ఞతకే వదిలేస్తున్నా !!ముమ్మాటికి మీరు దళిత ద్రోహులే అగ్రవరా?ల నాయకులు ఆడిస్తున్న ఆటలో మీరు పావులు మాత్రమే మిమ్మల్ని దళిత జాతి క్షమించదు అని హెచ్చరించారు

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**రాష్ట స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులను అభినందించిన రాష్ట యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య**

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూలై 6:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. ఈరోజున ములుగు జిల్లా క్రీడాకారులు జులై 11 నుంచి 13 వరకు ఉత్తనూర్ గద్వాలలో జరుగబోయే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపికైన ములుగు జిల్లా క్రీడాకారులను అభినందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని అదేవిధంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని , యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు , అదేవిధంగా క్రీడాకారులకు బాస్కెట్ బాల్ కిట్లు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు మరియు ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , సీనియర్ నాయకులు నల్లేల భరత్ కుమార్ , యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ , పి ఈ టీ శ్రీకాంత్,బాస్కెట్ బాల్ కోచ్ అంబాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం.. అభివృద్ధి.. కూటమి ప్రభుత్వం ఆకాంక్ష.

**నాడు వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.... నేడు కూటమి ప్రభుత్వం ఎర్పడి ఒక సంవత్సరం కాలానికే.... రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటికే 345 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి ఐటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు.**

రాయచోటి నంది పత్రిక జూలై 6 ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం అధికారములోనికి వచ్చిన మొదటి సంవత్సరములోనే అటు సంక్షేమం పలాలతో పాటు రాయచోటి నియోజకవర్గంలో 345 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరిగాయని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని కొనియాడారు. రాయచోటి నియోజకవర్గానికి జలజీవన్ మిషన్ క్రింద 240 కోట్ల రూపాయలతో ఆరు మండలాల్లో వున్న 910 పల్లెలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగింది. రాయచోటి నియోజకవర్గంలో 7,76,25000/- రూపాయలతో 375 గోకులం షెడ్డులు ఏర్పాటు చేయడం జరిగింది. రాయచోటి మున్సిపాలిటి ప్రభుత్వ ఆసుపత్రి నందు 29 కోట్ల రూపాయలతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ విభాగం ఏర్పాటుచేయడం జరిగింది. రాయచోటి మున్సిపాలిటి నందు 32 లక్షల రూపాయలతో సి.సి.డ్రైన్స్ నిర్మాణం చేయడం జరిగినది. పల్లెపండుగ పథకం క్రింద 33.96 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో సి.సి. రోడ్లు నిర్మాణాలు జరిగాయి. రాయచోటి నియోజక వర్గములో 17.49 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం క్రింద 271 బోర్లు వేయించి బోర్లకు మోటర్లు బిగించి దానికి పైపులైన్, విద్యుత్ మీటర్ల సౌకర్యం కల్పించడం జరిగింది. రాయచోటి నియోజక వర్గంలో 145 మంది రైతులకు 30 లక్షల రూపాయలతో వ్యవసాయ పనిముట్లు అందివ్వడం జరిగింది రాయచోటి నియోకవర్గంలో గత వై.సి.పి. ప్రభుత్వంలో మూసివేసిన 2 అన్నాక్యాంటీన్లను పునఃరుద్దరించి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచితంగా మూడుపూటలా రుచికరమైన భోజనం అందివ్వడం జరుగుతున్నది. రాయచోటి నియోజకవర్గంలో 41 లక్షల రూపాయలతో 101 అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం మరియు 69 అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణం చేయడం జరిగినది. నియోజకవర్గంలో గతంలో పేదలు అనారోగ్యనపడి కార్పొరేట్ హాస్పిటల్ లలో వైద్యం చేపించుకోలేక ఇబ్బందులు పడి అప్పులపాలు అయ్యారు. ఈరోజు మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి గారు తక్కువ రోజులలోనే.. సి.యం. రిలీఫ్ ఫండ్ క్రింద 150 మందికి 2,018,3116/- రూపాయలు అందించడం జరిగింది. పి.యం.జి.యస్.వై. గ్రాంట్ క్రింద 12 కోట్ల 85 లక్షలతో రామాపురం, సంబేపల్లి, రాయచోటి, గాలివీడు మండలాలో బి. టి. రోడ్లు నిర్మాణం చేయడం జరిగింది. రాయచోటిలోని 12 సాంఘీక సంక్షేమ వసతి గృహాలకు 3 కోట్ల రూపాయలతో మరమత్తులు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగింది. సమగ్ర శిక్షణ అభియాన్ క్రింద 17 పాఠశాల నందు 2.52 లక్షల రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం జరిగింది రాయచోటి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లోన్ని కె.జి.బి.వి. పాఠశాల నందు జూనియర్ కళాశాలలుగా మార్చుటకు 12.20 లక్షల రూపాయలతో అదనపు గదులు పనులు ప్రారంభించడం జరిగింది. గాలివీడు మండలం పి. కొత్తపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 11 లక్షల వ్యయంతో అదనంగా 10 తరగతి గదులు నిర్మించడం జరిగింది. చిన్నమండెం మరియు రాయచోటి పట్టణ మాసాపేట నందుగల కె.జి.బి.వి. స్కూల్ నందు 10 లక్షల రూపాయల వ్యయంతో ఆర్.ఓ. వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగినది. 849 మంది రైతులకు 16.9 మెట్రిక్



టన్నుల జొన్న విత్తనాలు దాని యొక్క వ్యయం 11,69,000/- రూపాయలు వాటిని 75 శాతము సబ్సిడితో రైతులకు పంపిణి చేయడం జరిగింది. వేంపల్లె నుండి మదనపల్లె రోడ్డు (యన్.హెచ్.44) నిర్మాణం చేపట్టడం జరిగింది. మరియు కడప రాయచోటి (యన్.హెచ్. 40) రింగురోడ్డు 1.5 కిలోమీటర్లు 11కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది, రాష్ట్రం ఎంతో నష్టపోయింది. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతా ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగింది. చెప్పిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగింది. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒకరికి 15000 రూపాయలు ఇవ్వడం జరిగింది. దీపం పథకం కింద అర్హులకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీర్చడం జరుగుతావుంది. వృద్దులు, వితంతువులకు 4 వేల రూపాయలు, దివ్యాంగులకు, కృష్ట వ్యాధి గ్రస్థులకు 6వేల రూపాయలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు, పూర్తిగా వైకల్యం కలిగిన వారికీ 15,000 వేల రూపాయలు చొప్పున మొత్తం 65 లక్షల మంది లబ్దిదారులకు పెన్షన్లు అందివడం జరుగుతావుంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ గారు తదితరులు పాల్గనడం జరిగింది.

## వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమివే అభివృద్ధికి మారుపేరే తెదేపా..

### కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప



ఆదోని ప్రతినిధి,జులై6, నంది న్యూస్ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అన్ని స్థానాల్లో గెలుపు పొందుతుందని రాష్ట్ర కురువ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప అన్నారు. ఆదివారం అయన నంది న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ప్రజల అభివృద్ధి సంక్షేమం జరగాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనేనని వారు తెలిపారు.. పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేస్తే ఫలితం ఖచ్చితంగా దొరుకుతుందన్నారు. రాజకీయాల్లో అందరూ కలిసిమెలిసిగా ముందుకు సాగితే అభివృద్ధి మరింత సాధించవచ్చు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాల్సిన అవసరం నాయకులపై ఉందన్నారు. నియోజకవర్గం లో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు చేయకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని వారు సూచించారు.

## చనిపోయిన జీవాలను (గొర్రెలు, పొట్టేళ్ళ) పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.



వేంపల్లి నంది పత్రిక జూలై 6 ఆదివారం ఉదయం పులివెందుల నియోజక వర్గం,వేంపల్లి మండలం లో కత్తులూరు,తాళ్ళపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదం లో ట్రాక్టర్ కింద పడి 19 జీవాలుచనిపోయాయి,12జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి,ఉత్తన్న,నాగరాజు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.జీవాలు తాటిమాకుల పల్లె గ్రామానికి చెందిన గోనమాకుల పల్లె గంగులయ్య కు చెందినవి. గంగులయ్య పేదవాడు,దళితుడు.ట్రాక్టర్ పులివెందుల కు చెందిన ఆనంద్ ది.గంగులయ్యకు తగిన నష్ట పరిహారం అందేటట్లు చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి ఎస్పై తిరుపేల నాయక్ కు సూచించారు.



# 'మెగా పేరెంట్స్ మీట్' నకు పటిష్ట ఏర్పాట్లు



**ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించాలి విద్యార్థులు, తల్లితండ్రులు, ప్రముఖులు అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి- కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**

ఏలూరు,చీఫ్ బ్యూరో జులై, 6 :నంది పత్రిక జిల్లాలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ మీట్' నకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 'మెగా పేరెంట్స్ మీట్' కార్యక్రమం ఏర్పాట్లపై ఆదివారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 1810 ప్రభుత్వ, 558 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 2,368 పాఠశాలల్లోనూ, మరియు 140 జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆరోజు జరగనున్న కార్యక్రమాలపై ఇన్విటేషన్ రూపొందించి విద్యార్థుల తల్లితండ్రులకు, ప్రముఖులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి విద్యార్థులందరూ యూనిఫామ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో 'మెగా పేరెంట్స్ మీట్' జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు, తల్లితండ్రులు, ప్రముఖులు పెద్దఎత్తున హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి భోజన సదుపాయాలతో ఎటువంటి సమస్యలు లేకుండా జాగ్రత్తగా వండించాలన్నారు. పాఠశాల కిచెన్ లో అగ్నిప్రమాదలు వంటి చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలనీ, అగ్నిమాపక సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. విద్యార్థులచే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం అటవీ శాఖ అధికారులు లక్షా 64 వేల 170 మొక్కలను సిద్ధం చేశారని, పాఠశాలలకు అవసరమైన మొక్కలను దగ్గరలోని అటవీశాఖ నర్సరీ ద్వారా పొందాలన్నారు. తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫోటో సెషన్ నిర్వహించాలని, అమ్మ ప్రాముఖ్యతను తెలియజేసేలా తల్లికి వందనం నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు వెంటనే పూర్తి చేసి, కార్యక్రమం రోజున విద్యార్థుల ఆరోగ్య నివేదిక ను అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. మానసిక ఆరోగ్యం,సైబర్ క్రైమ్ పై అవగాహన, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించాలన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో కూడా 'మెగా పేరెంట్స్ మీట్' కార్యక్రమం నిర్వహించేలా సంబందించి పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించాలన్నారు. 'మెగా పేరెంట్స్ మీట్' కార్యక్రమం ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. కార్యక్రమం ఏర్పాట్ల పనులు, 10 వతేదీన 'మెగా పేరెంట్స్ మీట్' కార్యక్రమం నిర్వహణను '%ూజాూా% యాప్' లో పొందుపరచాలన్నారు. ఈ సందరరేగా జిల్లాలో 1840 ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 54 వేల 113 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, జూనియర్ కళాశాలల విద్యార్థులకు రెండురోజులలో ఆరోగ్య పరీక్ష పూర్తిచేస్తామని, వారందరికీ ఆరోగ్య పరీక్షా కార్డులను పంపిణీకి సిద్ధం చేస్తామని డిఎంహెచ్ ఓ కలెక్టర్ వివరించారు.

## అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీమన్నారాయణుడు.

మంత్రాలయం జూలై06 (నందిదినపత్రిక ప్రతినిధి) అధర్మసంస్థాపనకు, రాక్షస సంహారం కోసం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీమన్నారాయణుడు. అవతారాలు ఎత్తి ఇలలో వెలసి భక్తుల కోరికలను తిరుస్తున్నారు. ఈదశ అవతారలలో నరసింహ అవతారం ముఖ్యమైనది. ఎందుకంటే ప్రహ్లాదుడనే భక్తుడు ఆపదలో ఉంటే ఆస్వామి స్వయంగా వచ్చి ఒక్క రూపం పొంది రక్షించి నారు. ఇప్పుడు ఆస్వామి కొలువైన ఉన్న యాధాద్రి శ్రీలక్ష్మి నరసింహాస్వామి ఆలయం గురించి తెలుసు కుందామా? యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో యాదగిరి గుట్ట ఒకటి. ఇది యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉంది. ఈపుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంగా ప్రసిద్ధి చెందింది. అయితే ఇప్పుడు యాదగిరిగుట్ట అనే పేరు ఇప్పుడు అధికారికంగా యాదాద్రిగా మారింది. ఈ ఆలయం నారసింహస్వామికి అంకితమై ఉంది, ఇది భక్తులకు ఎంతో శ్రద్ధాభక్తులతో కూడిన స్థలంగా మారింది. ఆలయ చరిత్ర:-ఈఆలయానికి సంబంధించిన పూరాణకథ ఒక ఎళీళీషి అయిన యాద మహార్షి ఒకసారి భగవంతుని తపస్సు చేశాడు. ఆతపస్సుకు తృప్తి చెందిన నారసింహ స్వామి అయనకు దర్శనం ఇచ్చాడు. అదే చోట ఆయన స్వయంగా స్వరూపంలో కొలువుదీరి, భక్తుల కోరికలు తీర్చుతానని వరమిచ్చాడు. అప్పటి నుంచి ఈ గుట్టను యాదవగిరి లేదా యాదగిరి గుట్ట అని పిలవడం ప్రారంభమైంది. దేవాలయం విశేషాలు: ఆలయం కొండపైన ఉంటుంది. అక్కడికిచేరాలంటే మెట్లు ఎక్కాలి లేదా రోడ్ మార్గంలో కార్లు, బస్సులు వెళ్లే ఏర్పాటు కూడా ఉంది. ఆలయంలో నరసింహస్వామి విగ్రహం పంచముఖి (ఐదు ముఖాలు) రూపంలో ఉంటుంది. ఇది ఒకగుహ దేవాలయం. స్వామి గరగుడిలో సాదారణ బండ ఫార్మేషన్‌లో ఏర్పడిన స్వరూపం కలదు. ఆలయ పునర్నిర్మాణం 2016 నుండి ప్రారంభమై, భవ్యంగా కట్టడాలు నిర్మించబడ్డాయి. ఈఆలయం ఇప్పుడు కంచి కామకోటి పీఠాధిపతుల సూచనలతో పంచరత్న శిల్పకళలో నిర్మించబడింది. ఆలయం కల్యాణమండపం, యాగశాల, ప్రసాదాల తయారీ కేంద్రం, పుష్కరిణి వంటి అనేక సదుపాయాలతో అభివృద్ధి చేయబడింది. ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు: ప్రతి సంవత్సరం వేడుకగా జరుపు కుంటారు. నరసింహజయంతి సందరరేగా ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించ బడతాయి. కార్తీకమాసంలో లక్షలాది మంది భక్తులు దీపములు వెలిగించి స్వామిని ఆరాధిస్తారు. ప్రయాణ సౌకర్యం: హైదరాబాద్ నుండి యాదాద్రి సుమారుగా 60 కిలోమీటర్లు దూరం ఉంటుంది. రోడ్డు, రైలు మార్గాలలో సులభంగా చేరవచ్చు. ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి.



# భారతదేశం హిందువులది అనటానికి ప్రమాణం ఏమిటి?

మంత్రాలయం జూలై06 (నందిదినపత్రిక ప్రతినిధి) భారతదేశం హిందువులది కాదు , బౌద్ధులది కాదు ద్రావిడులది కాదు. అసలు ఆర్యులు అనే జాతి ఎక్కడా లేదు. ఈదేశంలో హిందీ భాష మాట్లాడే హిందువులు , తమిళ (ద్రావిడులు) భాష మాట్లాడే తమిళులు, పంజాబీ మాట్లాడే పంజాబీలు , అస్సామి భాష మాట్లాడే వాళ్ళు, తెలుగు భాషమాట్లాడే వాళ్ళు, మలయాళం భాష మాట్లాడే వాళ్ళు , గుజరాతీ మాట్లాడే వాళ్ళు , బెంగాలీ మాట్లాడే వాళ్ళు ఇలా అనేక భాషలు మాట్లాడే వాళ్ళు ఉన్నారు. ఈ భాషలనిబట్టి ఆ మతాల వాళ్ళు ఉన్నట్లు ఊహించుకుని గందరగోల పడేవాళ్లు ఉన్నారు. భాష వేరు మతం వేరు. జాతి వేరు. అలాగే కాలగరరేలో కలిసి పోయిన భాషలు కూడా ఉన్నాయి. హిందీ భాష మాట్లాడే వాళ్ళు ఉన్నంత మాత్రాన ఇక్కడ హిందూ మతం లేదు. అది ఎప్పుడూ ఒక మతం కాదు. ఇన్ని భాషలు మాట్లాడే వాళ్లు ఉన్న దేశానికి పేరు భారతదేశం మనం అందరం భారత దేశంలో నివసిస్తున్నాం కనుక మనం భారతీయులం అవుతాము అంతే కానీ హిందువులం కాము, బౌద్ధులం కాము, ఆర్యులంకాము, ద్రావిడులం కాము, మనం భారతీయులం. ఇది అత్యంత పురాతనమైన పేరు. మన దేశం పేరు భారత దేశం. ఆర్యులు అనే జాతి ఎప్పుడూ ఎక్కడా ఉనికిలో లేదు. పాశ్చాత్యులు ,యూరోపిన్లు భారతదేశానికివచ్చి ఇక్కడ సంస్కృతభాష నేర్చుకుని మన దేశ సంస్కృతికి అబ్బురపడి ఈగొప్పతనం భారతీయులుకి మాత్రమే దక్కకూడదు మనం కూడా దీనిని అన్వయించుకోవాలి అని అసూయతో చితికిపోయారు అప్పుడు చరిత్ర ఆద్యంత వెతకటం మొదలు పెట్టారు. అప్పుడే మాక్స్ ముల్లర్ అనే ఒక జర్మన్ జాతీయుడు మన సంస్కృత భాష నేర్చుకుని రామాయణం మొదలైన గ్రంధాలలో ఆర్య , ఆర్యపుత్ర అనే సంబోధనలని చూసి దానికితమ మిడిమిడి జ్ఞానం తో విపరీత అర్ధం వెతికి ఆర్యులు యూరోపియన్లు , జర్మనీ కి చెందిన వారు , మధ్యధరా సముద్రం ప్రాంతం వారు అని ఒక వితండవాదం లేపారు. ఇక్కడ ఉన్న వాళ్ళలో నల్లగా ఉండే వాళ్ళు ద్రావిడులు లేక దస్యులు అని పేరు పెట్టి వాళ్ళు సృష్టించిన చరిత్ర ఇది వీళ్ళే చరిత్ర కారులు. ఈ మాక్స్ ముల్లర్ మన చరిత్ర ని వక్రీకరించిన వాళ్లలో ప్రధముడు. ఐతే యూరోప్ లో వేదాలు లేవు అందుకే వీళ్ళు వేదాలు మాస్ ఆర్యులు ఇక్కడికి వచ్చిన తర్వాత వ్రాసారు అని ఒక వితండవాదం మొదలు పెట్టారు. ఐతే వేదాలు ఇప్పటికీ యూరోపియన్ లకి తెలీవు . యూరోపియన్ లకే కాదు ఎవ్వరి కీ పట్టుబడని విద్య వేదం. ఐతే ఈ యూరోపియన్ లు సృష్టించిన వివాదం ఇప్పటికీ భారత దేశంలో చిచ్చు పెడుతూనే ఉన్నది. ఇక్కడి రాజకీయ నాయకులు ఈ వివాదాన్ని ఆయుధాలు గా వాడుకుంటున్నారు. వేదాలు , ఉపనిషత్తులు , పురాణాలు , భగవద్గీత , రామాయణం , మహాభారతం వీటి బేధం వాళ్ళకి ఇప్పటికీ బోధ పడలేదు. కొందరు యూరోపియన్లదని భారతీయులదని ఒకటే అని వితండవాదం చేస్తున్నారు. వీరి వాదం ఏమిటి అంటే యూరోపియన్ లు వలస వచ్చారు కనుకే వారి డిఎన్ఏ ఇక్కడి వారి డిఎన్ఏ ఒకటే అని వారి వాదన. భారతీయ రాజులు అశ్వమేధ యాగాలు , యుద్ధాలు చేయటానికి వెళ్లి అక్కడి స్త్రీ లని వివాహం చేసుకుని , సైనికులు దీరికాలం యుద్ధాలు చేసి అక్కడి వాళ్ళని పెళ్లిళ్లు చేసుకుని ఉండటం కూడా జరిగి ఉండే అవకాశాలు ఉన్నాయి కానీ భారతీయ చరిత్ర కారులు ఎక్కువగా యూరోపియన్ చరిత్ర కారులనే నమ్ముతారు. ఎందుకంటే వాళ్ళు తెల్లగా ఉంటారు కనక. అంటే మన చరిత్ర కారులకి నూన్యతా భావ్యం ఎక్కువ వాళ్లు మనకంటే తెల్లగా ఉంటారు కనుక ఇంతకి మించి ఏఆధారాలు ఈచరిత్రకారుల దగ్గర లేవు. భాష కూడా మన భాషని వాళ్ళ నుండే అనుకరణ చేసామని వాళ్ళ వాదం. ఇలాంటి ఆశాస్త్రీయ వాదనలతో పుట్టింది ఆర్య సిద్ధాంతం. ముఖ్యంగా మాక్స్ ముల్లర్ వలన. అందుకే అప్పటి నుండి వేదాన్ని పరాయి దేశం వారికి నేర్పించిటానికి వెనుకాడేవారు. మహేష్ యోగి , శ్రీ సత్యసాయి బాబా మొదలైన వారుతర్వాత వేదవిద్యని పాశ్చాత్యులకి నేర్పించారు. ఐతే తెలుగు (ఆంధ్రులు ) మాత్రం ద్రావిడులు కారు. ఆంధ్రులు విశ్వామిత్రుడి సంతతి వారు. ద్రావిడులు కేవలం తమిళులే. ద్రావిడ శబ్దం నుండే తమిళ శబ్దం పుట్టింది . తమిళులు (ద్రావిడులు) నల్లగా ఉండటానికి కారణం వాళ్ళు భూమధ్య రేఖ కి సమీపంలో ఉండటం వల్లనే అనిఅంటారు. అలాగే ఆఫ్రికా ఖండం నుండి భూమధ్య రేఖ దగ్గరా ఉండటం వల్లనే అఫ్రికన్ లు నల్లగా ఉంటారన్న ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## పిల్లవాడ్ని కొట్టాడని... టీచర్ పై దాడిచేసిన తల్లిదండ్రులు!

బిహార్‌లోని గయా జిల్లాలో ఒక పాఠశాల ప్రాంగణంలోనే దారుణ ఘటన చోటుచేసుకుంది. తమ కుమారుడిని కొట్టాడన్న ఆగ్రహంతో ఓ విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాలలోకి చొరబడి ఉపాధ్యాయుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గొడవపడుతుండగా, రాకేశ్ రంజన్ శ్రీవాస్తవ అనే ఉపాధ్యాయుడు వారిని వారించి చెంపదెబ్బ కొట్టారు.

దీంతో ఆ విద్యార్థులలో ఒకరు ఇంటికి వెళ్లి తనను టీచర్ కొట్టాడని కుటుంబ సభ్యులకు చెప్పాడు.వెంటనే తరగతులు జరుగుతుండగానే విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాలలోకి దూసుకొచ్చారు. టీచర్ రాకేశ్ రంజన్‌ను గుర్తించి ఆయనపై పిడిగుద్దులు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో ఉపాధ్యాయుడు ధర్మేంద్ర కుమార్‌ను కూడా చితకబాదారు. ఈ హఠాత్పరిణామంతో పాఠశాల ప్రాంగణంలో భయానక వాతావరణం నెలకొంది. విద్యార్థులు భయంతో తరగతి గదుల్లోకి వెళ్లి దాక్కున్నారు.

# ఈనెల 10న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో "మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్" ను పండుగలా నిర్వహించాలి

**మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి**

**ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జులై 6 నంది పత్రిక** ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీ ద్వారా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, జిల్లా విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అటవీ శాఖ అధికారి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల అసోసియేషన్స్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం నిర్వహణకు పండుగ వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మెంబర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాలల పూర్వ విద్యార్థులు, ప్రముఖులను ఆహ్వానించి వారందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా కొత్త స్కూల్ యూనిఫామ్ ధరించి విధిగా హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులు చేత వారి తల్లులకు పాద పూజ కార్యక్రమం నిర్వహించాలన్నారు. తల్లిని పూజించడం ద్వారా సమాజంలో ఇతర స్త్రీలను కూడా గౌరవించే సంస్కారం వారికి అలబడుతుందన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి చేత అమ్మ పేరుతో ఒక మొక్కను నాటించే ఏర్పాటు చేయాలని. ప్రతి పాఠశాలకు మొక్కలను సరఫరా చేసే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేయాలని ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందించి విద్యార్థుల చదువుకు సంబంధించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారులు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సంబంధించి జరిగిన ఏర్పాట్లపై సంబంధిత ఫోటోలు, వీడియోలు ఈనెల 8 తేదీ నుండి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల, కళాశాలలో చేపట్టుచున్నందున అవసరమైన పోలీసు బందోబస్తుకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా జిల్లా ఎస్పీకి సూచించారు. మెగా పిటిఎం కంటే ముందుగా పిల్లల ఆరోగ్య సమాచారాన్ని ముందుగానే పరీక్ష చేసి నమోదు చేయాలని, అలాగే పాఠశాలు, కళాశాలల వద్ద అవసరం మేరకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 8816299181 ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. ఈ మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేసి జిల్లాను, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా అందరూ సమన్వయంతో క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను కోరారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల అసోసియేషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి




**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 6 నంది పత్రిక** ఎరుకల జాతి ఆరాధ్య దైవం అయినా ఏకలవ్యుని జయంతి ఆదివారం నాడు ఘనంగా జరిగింది. పట్టణంలోని సాయిబాబా వీది లో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం జాతీయ నాయకులు మరియు జిల్లా అధ్యక్షుడు డా గంగన్న ఆధ్వర్యంలో ఏకలవ్యని చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగన్న మాట్లాడుతూ ఏకలవ్యుడు గొప్ప ప్రతిభావంతుడు, విలువిద్యలో ఆరితేరిన వాడు, మహాభారతంలో ముఖ్య పాత్ర పోషించిన వాడు.గురువు లేని విద్యని అభ్యసించి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప విలువిద్య కారుడు, గురువు అడిగిన వెంటనే బ్రొటన వేలును గురుదక్షిణగా, సమర్పించిన గొప్ప త్యాగమూర్తి,.. "నమ్మకానికి, విశ్వాసానికి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎరుకల జాతి ఆరాధ్యదైవం అయిన ఏకలవ్యుడు". ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్ష, కార్యదర్శి బైరి బాలరాజు, రమేష్, బైరి గురప్ప,చౌట వెంకటేష్, రమణ, నరసింహులు, ప్రసాద్, నందింపల్లె క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## నంద్యాలలో పొగకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.



**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా రాష్ట్ర న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్,ఎమ్,డి ఫరూక్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, మంత్రి రేపు క్యాబినెట్ మీటింగ్ జరగబోతుంది,ఆ యొక్క మీటింగ్ లో పొగాకు రైతు లా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినిపించి కచ్చితంగా నంద్యా లలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రామచంద్రుడు ఏ రాజశేఖర్ అదేవిధంగా నాయకులు సురేష, సుబ్బరాయుడు,పుల్లా నరసింహులు,తదితరులు పాల్గొనడం జరిగింది.



# మాది రైతు ప్రభుత్వం.





## ఫోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి నీరు విడుదల చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు. జూలై 06 . (నంది పత్రిక ):**మాది రైతు ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాయలసీమ రైతులు ఈ ఖరీఫ్ సీజన్ లో సకాలంలో పంటలు సాగుచేసుకునేందుకు జులై మొదటి వారంలోనే సాగునీరు విడుదల చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల పరిధిలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద క ృష?మ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయ సూర్యలు ప్రత్యేక పూజలు చేసి ఐదవ గేటు నుంచి రెండు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. తెలుగుగంగ ఎస్ ఈ నాగేంద్ర కుమార్, ఈ ఈ సుబ్రహ్మణ్యం రెడ్డి, డి ఈ లు రఘురామిరెడ్డి, పాండురంగారెడ్డి, ఏ ఈ లు విష? వర్ధన్ రెడ్డి, తిమ్మారెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, గ్రామ సర్పంచ్ పల్లె తిరుమలమ్మ తదితరులు పాల్గొన్నారు. తెలుగుగంగ ఇంజనీర్లు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య పూజలు చేసి 5 వ గేటు నుంచి మొదటి రెండు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయగా క్రమంగా 5 వేల క్యూసెక్కులకు పెంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని వివరించారు.

## గీత మృత్యు భయాన్ని తొలగించి అమృతత్వాన్ని కలిగిస్తుంది



**కర్నూలు. జూలై 06 . (నంది పత్రిక ):**భగవద్గీత మ ృత్యు భయాన్ని తొలగించి అమ ృతత్వాన్ని కలిగిస్తుందని, అటువంటి భగవద్గీతను అందరూ పారాయణం చేయడమే కాకుండా అనుష్టానం చేయాలని గుంటూరు జిల్లా, నంబూరు కాళీవన ఆశ్రమం పౌరాణిక ప్రవచకులు, హైందవశ్రేష' పురష్కార గ్రహీత శ్రీనివాస రామానుజ దాసు అన్నారు. కర్నూలు పట్టణం, ఎన్. ఆర్. పేట లోని గీతా ప్రచార ధామం నందు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈనాటి సమాజానికి భగవద్గీతను పరిచయం చేసి విస్త ృత వ్యాప్తికి క ృషిచేసిన వ్యాసాశ్రమం పీఠాధిపతులు పూజ్యశ్రీ మలయాళ సద్గురువు జన్మించిన రోజు కూడా తొలిఏకాదసేనని, భగవద్గీతకు ఎంత వ్యాప్తి కలిగిస్తే అంత దేశానికి ప్రపంచానికి హితాన్ని చేకూర్చినటువంటి వారవుతారని వారు ఉదౌటించారు. ముందుగా గోమాతకు పూజలు, శ్రీకృష?డికి అభిషేకం, విశేషాలంకరణ, తదనంతరం సంపూర? భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ప్రచార ధామం నిర్వాహకులు గీతారత్న పురస్కార గ్రహీత డి.వి. రమణ మాట్లాడుతూ ప్రతి ఏకాదశికి సంపూర? భగవద్గీత పారాయణం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొనగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధార్మిక ప్రవచకులు కళ్ళే వేణుగోపాల శర్మ, గీతా ప్రచార ధామం సభ్యులు ఇల్లూరి వెంకటరమణ, సింహాద్రి రమేష్, జగన్మోహన్, మహాబలేశ్, విష? సహస్రనామ పారాయణ సంఘ అధ్యక్షుడు మల్లెల పుల్లారెడ్డి, శ్రీ వెంకటేశ్వర సంగీత న ృత్య కళా నిలయం అధ్యక్షులు నాగమల్లేశ్వరమ్మ, నాట్యాచారిని దేవిశ్రీ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆమహనీయునికి నంద్యాల బస్టాండ్ దగ్గరలో విక్టోరియా క్లబ్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమానికి ఎంత తోడ్పాటుగా ఉంటూ ఉప ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన తొలి తరం దళిత నాయకులు బాబు జగ్జీవన్ రామ్ నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో గాని భారతదేశ భవిష్యత్తు గురించి వారి అడుగుజాడల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి వారి తండ్రి ఆశయాల కనుగుణంగా లోక్సభ మాజీ స్పీకర్గా తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు తెచ్చుకొని భారతదేశానికి సేవలందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, జిల్లా మైనార్టీ నాయకులు అహ్మద్, జిల్లా సెక్రెటరీ చాబోలు సలాం , సుదర్శన్ పాల్గొన్నారు.



## సిపిఐ పట్టణ 17వ మహా సభను జయప్రదం చేయండి

**-కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి**

**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**శాఖా మహాసభలలో భాగంగా సలీం నగర్ సిపిఐ శాఖ మహాసభ భూమిని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సీనియర్ కామ్రేడ్ షహీన్ ష పతావిష్కరణ గావించడం జరిగింది .సలీం నగర్ నూతన శాఖను 9 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది .శాఖ కార్యదర్శిగా భూమని శ్రీనివాసులు .సహాయ కార్యదర్శిగా. సుబ్బరాయుడు. ప్రకాష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ శాఖ మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు .మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. డాక్టర్ అమీర్ గారు. హాజరు కావడం జరిగింది.ర్యాలీ అనంతరం జరిగిన సభలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖున సిపిఐ పట్టణ 17వ మహాసభ ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీనివాస నగర్ సెంటర్ నుండి రామక ృష? డిగ్రీ కాలేజీ ప్రక్కన ఉన్న వివేకానంద ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మహాసభ మొదలు కావడం జరుగుతుంది.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కె రామాంజనేయులు గారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాబా ఫక్రుద్దీన్ హాజరు కావడం జరుగుతుంది. కనుక సిపిఐ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.




## కోరుట్ల చిన్నారి హత్య కేసులో ట్విస్ట్... హంతకురాలు ఆవిడేనా!

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శనివారం రాత్రి జరిగిన ఐదేళ్ల చిన్నారి హితీక్ష హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చిన్నారి అద ృశ్యమైన కొద్ది గంటలకే పక్కింటి బాత్రూమ్లో రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించడం తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ ఘటన వెనుక కుటుంబ కలహాలే కారణమని, బాలిక సొంత పిన్ని మమతనే ఈ ఘాతుకానికి పాల్పడి ఉండొచ్చని పోలీసులు బలంగా అనుమానిస్తున్నారు.

# ఘనంగా ఆషాడశుద్ధ తొలి ఏకాదశి





నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):ఉత్తరాయణం మరియు దక్షణాయనం తో కూడిన మాసమే ఈ ఆషాడ మాసం. ఈ ఆషాడ మాసంలో ఎన్నో పవిత్రమైన రోజులు మరియు పండుగలు జరుపుకునే మాసం. ఈ మాసంలోనే తొలి ఏకాదశి పండుగ, పూరి జగన్నాథ రథయాత్ర, బోనాల పండుగ, అమ్మవార్లకి శాకాంబరి అలంకారములు మొదలైనటువంటి అన్నియు ఈ మాసంలోనే జరుపుకొనుచున్నాము.అటువంటి ఈ పవిత్రమైన మాసంలో నంద్యాల సంజీవ్ నగర్ రామాలయంలో వెలిసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అలంకారంతో మీ ముందు సాక్షాత్కారం అయ్యారు,వేలాది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకొని ఈ తొలి ఏకాదశిని పురస్కరించుకొని భగవత్ సేవా సమాజ్ వారు లోక కళ్యాణార్థం స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయశర్మ వారు చేయిస్తున్న సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొని అన్ని కథలు విని మహా మంగళ హారతులు కనులారా చూసి పాలకవర్గం వారు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ విశేష శ్రీ సత్యనారాయణస్వామి వ్రతములో 100 మందికి పైగా భక్తులు తమ పేర్లను ముందుగా నమోదు చేయించుకొని చక్కగా, అందంగా కలశ స్థాపన, మహా సంకల్పం, నవగ్రహ పూజ, ఇత్యాది అర్చనలతో తాము తెచ్చుకున్న స్వామి వారి ప్రతిమకు పంచామృత అభిషేకం అలంకరణ చేసి, స్వామి వారు చెప్పిన వ్రత విశేషాలు, చెప్పిన కథలు విశ్లేషించిన విధానాన్ని భక్తులు మహానందం పొందారు.





## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోర్టుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జులై 9న టేక్కె మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా జులై 9న కార్మికుల సత్తా చాటేలా ఉండాలని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి ,బాలవెంకట్, పి వెంకట లింగం ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ప్రజలకు కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు లు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,



అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని, దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వాలని, కార్మికులు చేసే పోరాటానికి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు పలకడం జరిగిందని, ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు సిఐటియు నాయకులు గోపాల్, జైలాన్. వెంకట్రావు షఫీ లతోపాటు మరో 30 మంది 30 కి పైగా బైకులు తో కార్మికులు పాల్గొనడం జరిగింది.

# సేంద్రియ ఆయుర్వేద ఉత్పత్తులతో ఆరోగ్యం



### జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యం

కర్నూలు నంది పత్రిక .... వినియోగదారులకు కెమికల్ ఉత్పత్తులు వాడకం వల్ల అనారోగ్యానికి గురవుతారని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త తెలిపారు .ఆదివారం ఆయన సేంద్రియ, వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ కేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేంద్రియ, వ్యవసాయ ఉత్పత్తులు వాడకం పెరగడం వల్ల నాణ్యమైన వస్తువులతో పాటు ఆరోగ్యంగా జీవనం సాగుతుందని తెలిపారు. ఐఎస్ఐ ఎగ్మార్క్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అదేవిధంగా సేంద్రియ వ్యవసాయ ప్రొడక్ట్స్ వాడకం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఉత్పత్తులను వినియోగదారులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. త్వరలో మరిన్ని స్టాల్స్ ను కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నట్లు అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఉద్యోగులు వివిధ వర్గాల వారు ప్రజలకు అందుబాటులో ఆర్గానిక్ ప్రోడక్ట్లు ఉంచడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని వారు తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూ కూడా ఆర్గానిక్ ప్రాడక్టులు వాడటం ఎంతో అవసరమని బతికి ఉన్నంతకాలం ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని అని తెలిపారు . ప్రజల్లోకి మరింత ఆర్గానిక్ ఉత్పత్తుల వాడకం పై అవగాహన కలిగించాలని ప్రముఖ వ్యాపారవేత్త శ్రీమతి లక్ష్మి తెలిపారు .వీరుతో పాటు పలువురు



మహిళలు వివిధ యూనియన్ నాయకులు ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేశారు ఐ ఎం సి ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు జనతా ఫౌండేషన్ కృషి చేయడం అభినందినీయమని వారు తెలిపారు. ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్ ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు ప్రతాప్ తో పాటు పలువురు మహిళలు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు

# ఈ నెల 7న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):ఈ నెల 7న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "%ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ%" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం



కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీ గురుకులానికి పేరెంట్ కంచం అంజయ్య 50 ఫ్యాన్లు అందజేత



రంగారెడ్డి,మొయినబాద్, జులై 6 మొయినాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు శివ ప్రసాద్,లాలు ప్రసాద్, తండ్రి కంచం అంజయ్య ఎంజేపీ గురుకుల పాఠశాలకు 50 ఫ్యాన్లు అందజేశారు.వారికి ఎంజేపీ గురుకుల సెక్రెటరీ సైదులు, ప్రిన్సిపాల్ జంగం నరేష్ మరియు సిబ్బంది అతనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ట్ టీచర్ రాజేష్, పీడీ శ్రీనివాస్, దేవులపల్లి రమేశ్, రాథోడ్ మోహన్, కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు నంది పత్రిక.. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## సుపరిపాలన తొలి అడుగులో పండుగ వాతావరణం

### చంద్రన్న అఖిలమ్మ పాలనపై హర్షాతిరేకం : యూనిట్ ఇంచార్జి యు. వి. సుబ్బయ్య.



శిరివెళ్ల :- (నంది పత్రిక) మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో 97, 98వ బూతులో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం యూనిటీ ఇన్చార్జి ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో భూతి ఇంచార్జీలు 50 శాతం గ ృహ కుటుంబాలను కలిసినట్లు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం రెండు బూతులలో పండుగ వాతావరణం నెలకొన్నదని బూతి ఇన్చార్జీలు ఉల్లి గురు మోహన్, చాకలి మద్దిలేటి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఐదు రోజులపాటు నిర్విఘ్నంగా కొనసాగుతున్నదని యూనిటీ ఇన్చార్జి ఉల్లి వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు భూమా అభిమానులకు ముందుగా తొలి ఏకాదశి మరియు మొహరం పండుగలా శుభాకాంక్షలు తెలియజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెళ్ళిన ప్రతి ఇంటిలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. నేడు కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమంది అరుపులైన విద్యార్థినీ విద్యార్థులకు 13 వేల రూపాయలు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా యువి సుబ్బయ్య పేర్కొన్నారు. పెన్షన్ దారులు తల్లికి వందనం లబ్ధిదారులు అభివ ృద్ధి సంక్షేమాలు లబ్ధి పొందిన కాలనీ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారని యు వి సుబ్బయ్య పేర్కొన్నారు. ఏడాది పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 50 శాతం గ ృహాలు పూర్తిచేసుకుని ముందుకు వెళుతున్న సందర్భంగా యూనిటీ ఇన్చార్జి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావు వర్ధంతి



కర్నూలు నంది పత్రిక..... ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావు వర్ధంతి నీ కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం కనీసం ప్రభుత్వ అధికారులు దండకూడా వేయకుండా దళిత స్వాతంత్ర సమరయోధులను అవమానించడం చాలా బాధాకరం స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆర్ ఎస్ రోడ్డు సర్కిల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహానుభావుల వర్ధంతిలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు జయంతులను ఏ విధంగా నిర్వహిస్తారో వర్ధంతులను కూడా అదే విధంగా జరిపి మహానుభావులు చేసినటువంటి గొప్ప త్యాగాలను ప్రజలకు తెలిసే బాధ్యత మనపై ఉందని వారిని కొనియాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత అతి చిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు భారతదేశ మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అతను ఎన్నో సామాజిక సేవలు నాయ రాజ్యాంగంలో పొందుపరచబడిన దానిని నిర్ధారించాడు 40 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు ముఖ్యంగా అతను 1971 ఇండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు భారతదేశంలో హరిత విప్లవం విప్లవాన్ని భారత వ్యవసాయాన్ని ఆధునికంచడంలో తన రెండు పదవీకాలంలోనే కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని ఏరుపడకుండా చూశాడు అలాంటి గొప్ప మహానుభావులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు కమతం పరుశురామ్, రైల్వే ప్రసాద్, స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ, సర్వీస్ రెడ్డి జిల్లా కార్యదర్శి, గద్ద రాజశేఖర్ ఆర్టిఐ టౌన్ ప్రెసిడెంట్, ప్రభుదాస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, సత్యరాజు ఎంప్లాయిస్ సిటీ ప్రెసిడెంట్, నవీన్ యూత్ కర్నూలు జిల్లా ప్రెసిడెంట్, రాజేష్ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ, యోగి, యోగేంద్ర కుమార్, చందు యూత్ సెక్రెటరీ , ఏసు, వనేష్, రాజు, నాగరాజు, శ్రీకాంత్, అశోక్, తిమ్మప్ప, శివ,

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు (సోమవారం) కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహణ సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మ.1.30 గంటల వరకు పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరంచీఫ్ బ్యూరో: జూలై 6, నంది పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారులి. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పిజిఆర్ఎస్ ) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి లి%వీవవనిశీఖివ. ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు



# రైతు బజార్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసి





**వినియోగదారులకు సరసమైన ధరల్లోనాణ్యమైన కూరగాయలు, సరుకులు అందజేయాలని ఆదేశం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం చీఫ్ బ్యూరో జూలై 6 నంది పత్రిక భీమవరం పట్టణంలో ఉన్న రైతు బజార్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు బజార్ అంతా కలియ తిరిగారు. రైతు బజార్ లో లభ్యమవుతున్న కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు, నిత్యవసర సరుకులు షాపులను పరిశీలించారు. వాటి నాణ్యతపై ఆరా తీశారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తాజాగా ఉండాలని వ్యాపారస్తులకు సూచించారు. కూరలు కొన్న వినియోగదారులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బోర్డు మీద ఉన్న ధరలకే కూరగాయలు అందుతున్నాయాఅని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సరస్వమైన ధరలలో నాణ్యమైన కూరగాయలు, సరుకులను అందించుటకే ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది రైతు బజారు బయట నిర్వహిస్తున్న షాపులను వెంటనే ఖాళీ చేపించి లోపల అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు పై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సి ఐ ను ఆదేశించారు. రైతు బజార్ లో షాపులు పై కప్పులు పాడైపోయి ఉండడం గమనించిన ఆయన వెంటనే రైతు బజార్ మరింత అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు, షాపులు పై కప్పులు, ఇంటర్నల్ డ్రైనేజీ రిపేరు చేయుటకు ప్రతిపాదనలను తయారుచేసి నిధులు మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ ఏడి కి సూచించారు. పాడైయున్న ఎల్ ఈడి బోర్డు తక్షణం రిపేర్ చేయించాలని, త్రాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని. మరుగుదొడ్లు , ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించి శుభ్రముగా ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ను ఆదేశించారు. ఈ సందర్భంలో మార్కెటింగ్ ఎడి కె.సునీల్ కుమార్, రైతు బజార్ ఎస్టేట్ అధికారి పి.కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పిజిఆర్ఎస్ ) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

ఏలూరు, చీఫ్ బ్యూరో జూలై 6: నంది పత్రిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల ద ృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) సేవలను సోమవారం 7.7.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూలై 7వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.



ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



మంత్రాలయం , న్యూస్ :- నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంటరానితనాన్ని ఎదుర్కొని పాఠశాలలో గురువుని ఎదిరించి విద్యార్థులకు సమాంతరంగా నీళ్లు తాగే విధంగా ఉద్యమాలు చేసి, రాజకీయ దురంధరుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు, రాబోయే రోజుల్లో జగ్జీవన్ రామ్ ఆశయాల, సిద్ధాంతాలను రాష్ట్రవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న , జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం,జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి సంఘటియోహన్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం దేవరపాటి అనిల్ కుమార్, మారెన్న, నాగేంద్ర జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షుడు గాడిమోడీ నరసింహులు మాదిగలు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో కన్నడ సినీ యువ నటుడు యువరాజ్ కుమార్



మంత్రాలయం, న్యూస్ :- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ప్రముఖ కన్నడ నటుడు, దివంగత రాజ్ కుమార్ మనవడు యువరాజ్ కుమార్ ఆదివారం వచ్చారు. వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి నిజ బ ృందావనాన్ని దర్శించుకున్నారు. యువరాజ్ కుమార్ మంత్రాలయంకు వచ్చారని తెలుసుకున్న కన్నడ భక్తులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమం... ఎంపీ బైరెడ్డి శబరి

**సుపరిపాలనలో- తొలి అడుగుకు విశేష స్పందన. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



జూపాడుబంగ్లా జూలై 7 (నంది పత్రిక) రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా క ృషి చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారద్యంలో ప్రజలకు అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, అవి ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజల నుంచి తెలుసుకునేందుకే ఇంటింటికి వస్తున్నామని, ప్రజల నుంచి విశేష స్పందన ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మండల పరిధిలోని ఆదివారం పోతిరెడ్డిపాడు గ్రామంలో సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ పల్లె తిరుమలమ్మతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో 80 శాతం నెరవేర్చామని, విజనరీ లీడర్, సీఎం చంద్రబాబు వల్లే ఇదిసాధ్యమైందన్నారు. ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా ఉండేందుకే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంటింటికి వస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అందని వారికి కూడా న్యాయం చేసేందుకు ఇంటింటి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న ప్రజలు సీఎం చంద్రబాబును, ఉమ్మడి ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని అన్నారు. పోతిరెడ్డిపాడులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, గ్రామ సర్పంచ్ పల్లె తిరుమలమ్మ, టీడీపీ నాయకులు పల్లె శివానందరెడ్డి , బాలనారాయణ గౌడ్, షరాదీన్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి చీఫ్ బ్యూరో జులై 6 నంది పత్రిక ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 7వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.



## కులమతాలకుఅతీతంగమొహరం

మంత్రాలయం న్యూస్ : - నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం తో పాటు మండలం లో వివిధ గ్రామాల లో మొహరం పండుగ వేడుకలు ఆదివారం ప్రజలు కులమతాలకుఅతీతంగా ప్రశాంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం పీర్ల చావిడి లో కొలువైన హసన్ హుశేన్, ఇమాం ఖాశీం పీర్ల దేవుళ్లను భక్తుల హర్షధ్వనుల మధ్య భాజభజంత్రీల మధ్య డోలు దప్పుల మధ్య తుంగభద్ర నది వరకు ఊరేగింపు వెళ్లాలి. అక్కడ పవిత్ర తుంగభద్ర నది లో పీర్ల దేవుళ్లను నిమజ్జనం చేశారు. అలాగే మండల పరిధిలోని వగరూరు, తిమ్మాపురం, మాధవరం, సుంకేశ్వరి, సూగురు,రాంపురం, రచ్చమరి, మాలపల్లి, సింగరాజన్నహల్లి, తుంగభద్ర, ఖగ్గల్ తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కడ నుంచి నేరుగా ఫాతేహాలు చదువుతూ పీర్ల చావిడి కీ చేరుకుని ఫాతేహాలు నిర్వహించారు. దీంతో పది రోజుల మొహరం వేడుకలు ముగిస్తాయి. ఈ వేడుకలను చూసేందుకు గ్రామస్తులు భారీగా తరలి వచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్సై శివాంజులు, మాధవరం ఎస్సై విజయ కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.





# జూలై 10 వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి




## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, నంది పత్రిక...**జూలై 10 వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో , జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఆదివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులతో, ఎంపిడిఓ లతో, మండల విద్యాశాఖ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,అదే విధంగా ఈ సంవత్సరం జూలై 10 వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము ఘనంగా నిర్వహించాలన్నారు.. నిర్దేశించిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలన్నారు... విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి ఇంచార్జి మంత్రి, మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు... పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... అదే విధంగా మిడ్ డే మీల్స్ కి సంబంధించి జోన్ 4 కి ఒక ప్రత్యేకమైన మెనూ ను కేటాయించడం జరిగిందని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. అందుకనుగుణంగా సరిపడినన్ని బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమం కింద లీప్ యాప్ లో విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారికి మొక్కలు అందచేసి తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. డిఎఫ్ఓ, డ్వామా పిడి లతో సమన్వయం చేసుకొని మొక్కలను రవాణా చేయించుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. ఇందుకు సంబంధించిన ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు...ఈ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు తెలిసేలా మండల స్థాయిలో ప్రెస్ కానఫరెన్స్ లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ, ఎంఈఓ లను ఆదేశించారు... జిల్లాలో జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 ను పర్యవేక్షణ చేసేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నంబర్ ను అందరికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. మండలాలలో ఈ కార్యక్రమం విజయ వంతంగా జరిగేలా సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను, ఎంపిడిఓ లను, ఏంఈఓ లను ఆదేశించారు... విద్యార్థులకు సంబంధించిన హెల్త్ స్క్రీనింగ్ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ లో హెల్త్ కి సంబంధించిన విషయాలు కూడా రాయాల్సి ఉంటుందన్నారు... మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల పురోగతి పై




పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... జిల్లాలో 10 వ తరగతి పరీక్షల్లో సప్లిమెంటరీ పరీక్షల తర్వాత 89 శాతం ఉత్తీర?త సాధించడం జరిగిందన్నారు... సమాజం, రాష్ట్రం, దేశం ముందుకెళ్లాలంటే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. అర్హులైన ఏ ఒక్కరు కూడా తల్లికి వందనం పథకం మిస్ కాకూడదు అర్హులైన ఏ ఒక్కరు కూడా తల్లికి వందనం పథకం మిస్ కాకూడదని కలెక్టర్ తెలిపారు..తల్లికి వందనం పథకం మిస్ అయి ఉంటే, పాఠశాల వారీగా ఏ కారణం చేత తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరలేదు అని లిస్ట్ తయారు చేయాలన్నారు.. వీటిని స్వయంగా ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు పత్తికొండ ఆర్డీఓ లు స్క్రూటినీ చేయాలన్నారు..

ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ లు ఒక టీం గా ఏర్పడి ఈ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. చాలా చోట్ల జాయింట్ ఎల్ పి ఎం సమస్య వల్ల తల్లికి వందనం లబ్ధి కుటుంబం మిస్ అయినట్లు తెలుస్తోందని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్,డిఎఫ్ఓ శ్యామల, డివిఈఓ సుధీర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు..

# వీధికుక్కల దాడిలో కృష్ణ జింక మృతి





**రుద్రవరం ప్రతినిధి జూలై 06 (నంది పత్రిక):** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని బత్తలూరు సమీపంలో ఓ మగ కృష? జింక మ ృతి చెందింది. వీధికుక్కలు వెంబడించడం వల్ల షాక్‌కు గురై జింక చనిపోయినట్లు పశువైద్యాధికారులు నిర్ధారించారు. ఇంచార్జ్ రేంజ్ అధికారి ముత్తుజా ఆదివారం మాట్లాడుతూ, బత్తలూరు గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు గ్రామ సమీపంలో మగ కృష? జింక చనిపోయిందని తెలిపారు. దీంతో సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపి, మ ృతి చెందిన జింక కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎర్రగుడి దిన్నె పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ పోస్టుమార్టం నిర్వహించారు. వీధికుక్కల దాడి వల్లే జింక షాక్‌కు గురై మరణించినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. అనంతరం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృష? జింక కళేబరాన్ని పూర్తిగా దహనం చేశారు. ఈ ఘటనలో రుద్రవరం డాగ్ స్క్వాడ్ సెక్షన్ ఆఫీసర్ మాబుఖాన్, రుద్రవరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, రక్షణల ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ .

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో... ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**కర్నూలు నంది పత్రిక...** జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు.అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, %జజ% కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు.గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు .అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

# శ్రీశైలంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా...



**శ్రీశైలం ప్రతినిధి:: జులై 06 (నంది పత్రిక)** జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు గౌరవ పూజ్యులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సనాతన ధర్మం పట్ల అవగాహనతో జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశ విధి విధానములు, జమ్ము కాశ్మీర్, అఖండ భారత్ పోరాటం మొదలుపెట్టాడు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము శ్యాం ప్రసాద్ ముఖర్జీని అరెస్టు చేసి జైల్లో పెట్టి అంతమందించడం జరిగింది. తదుపరి సంఘ్ పార్టీ మరి కొంతమంది పెద్దలు, భారతీయ జనతా పార్టీగా నామకరణం చేయడం జరిగింది. తదుపరి శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ గత ప్రధాని కీర్తిశేషులు అటల్ బిహారి వాజ్పేయి మరియు ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జీ ప్రస్తుతం అమలు చేస్తున్న పూర్తి కార్యక్రమాలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేస్తూ, ఆయన సూచనలను పాటిస్తూ, ఈనాడు భారతీయ జనతా పార్టీ భారతదేశానికి ప్రపంచంలోనే ప్రధాన విశ్వ గురువుగా నిర్మాణం చేస్తూ, ముందుకు సాగుతున్నారని.., అఖండ భారత్ నిర్మాణం వరకు, ఈ సంకల్పం నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ అంచలంచలుగా పూర్తి భారత దేశంలోని అన్ని స్థానాలను గెలుపు పూర్తి చేస్తుందని ఈనాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదినం శుభ సందర్భంగా, శ్రీశైలం మహా క్షేత్రంలోని సనారీ విశ్వేశ్వర స్వామి అన్నపూరా?దేవి గ ృహస్థ ఆశ్రమంలో ఆదివారం సాయంత్రం 5:30 సమయంలో, శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంఘ పెద్దలు, పార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొనడం జరిగింది. అంతిరెడ్డి అరవింద రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం నంద్యాల జిల్లా. 8686596596

# బీరన్న బోనాల జాతర.

**కేసముద్రం, జులై 06(నంది పత్రిక):**తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని బేరువాడ, ఉప్పరపల్లి గ్రామాలలో కురుమల కులదైవమైన బీరన్న స్వామికి అంగరంగ వైభవంగా బోనాల జాతర నిర్వహించారు. ప్రతి సంవత్సరం కురుమల ఆధ్వర్యంలో బీరన్నకు బోనాలు సమర్పించి, పొట్టేళ్ల బలితో మొక్కులు తీర్చుకుంటామని, బీరన్న ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కురుమ కుల పెద్ద మనుషులు కోరుకున్నారు. బేరువాడలో ముదిగిరి సాంబయ్య, జూకంటి కొమురయ్య, తుప్పతి ఐలయ్య, జూకంటి కుమారస్వామి, సూరయ్య, కుమారస్వామి, రమేష్, సాంబయ్య, అశోక్, వీరస్వామి, రాధాక ృష?, ఉప్పరపల్లి గ్రామంలో కుండే ఐలయ్య, కంచ మల్లయ్య, కుండే చంద్రయ్య, కంచ వీరయ్య, కంకల శ్రీను, కంచ శ్రీనివాస్, కుండె బీరయ్య, కుండే వెంకన్న, అల్లి వెంకన్న, యార మధు, కంచ అశోక్, కంకల కుమారస్వామి, యార ముత్తయ్య, కంచ భద్రయ్య, కంచ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# రుద్రవరంలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

## 250 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు




**రుద్రవరం ప్రతినిధి జూలై 6 (నంది పత్రిక):** పిచ్చికుక్క కాటు అత్యంత ప్రమాదకరమని, దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా 30 వేల మంది మరణిస్తున్నారని పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పశువైద్యశాలలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిచ్చికుక్క కాటు వల్ల సంభవించే మరణాలను అరికట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా జూలై 6న కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రుద్రవరం మండలంలో 250 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేసినట్లు తెలిపారు. పిచ్చికుక్కలు మనుషులను లేదా పశువులను కరిచినప్పుడు ఈ వ్యాధి వ్యాపిస్తుందని, వ్యాధి లక్షణాలు బయటపడినట్లయితే మరణం సంభవిస్తుందని హెచ్చరించారు. అందువల్ల కుక్కలు కరిచిన వెంటనే టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "జయప్రదంగా జన విజ్ఞాన వేదిక 18వ జిల్లా మహాసభలు"




**కర్నూలు నంది పత్రిక.......**భిన్నత్వంలో ఏకత్వం ఉండే గొప్ప దేశం భారతదేశం అని ఈ దేశంలో ప్రతి పౌరుడు భద్రంగా ఉండాలంటే గాంధీ, అంబేద్కర్, మార్క్స్ భావజాలాలు నేటి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయో పరిశోధన చేసి ఉపయోగించుకోవాలని తెలంగాణ జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ ఎల్ మురళీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూల్ నగరంలోని హార్ట్ ఫౌండేషన్ సమావేశం మందిరం యందు వేదిక 18 వ జిల్లా మహాసభలు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు బర్మా సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో కూడా మూఢనమ్మకాలు ఇంకెంతకాలమని ఇకనైనా సైన్స్ పరిశోధనలకు ప్రభుత్వాలు నిధులు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు బర్మా సురేష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ ను ఉపయోగించుకునే మూఢ నమ్మకాల ప్రచారం చేస్తున్నారని నిత్య జీవతం లో సైన్స్ ఒక భాగం అని తెలిపారు. సైన్స్ నిత్య నూతనంగా నూతన ఆవిష్కరణ లకు శ్రీకారం చుడుతుంటే మన జనం మాత్రం మూడ నమ్మకాలని నమ్మకం పేరుతో ప్రచారం చేస్తున్నారని అన్నారు. మన మహిళలు ఎంత అధునాతన వస్త్ర ధారణ వేసుకున్నా జనం చూసి దిష్టి తగులుతుంది అనే పేరుతో కాళ్ళకి దారాలు కట్టుకుని నమ్మకం పేరుతో మూఢనమ్మకాల వైపు పరుగులు పెడుతున్నారని అన్నారు.. మొన్నటి వరకు మహిళలే అనుకుంటే ఇప్పుడు పురుషులు కూడా ఇంకో కాలికి దారాలు కట్టుకుంటున్నారని మరి పురుషులు కూడా అందంగా రెడీ అవుతున్నారని కావున దిష్టి పోవాలని వీరు కూడా దారాలు కట్టుకుంటునారా అని ప్రశ్నించారు. ప్రతి వ్యక్తి కి సమాజం ఎంతినిచ్చిది అని కావున ప్రతి ఒక్కరూ సమాజం కోసం పని చేయాల్సిన అవసరం ఎంతో ఉందని సమాజం కోసం పనిచేసే వారికి జన విజ్ఞాన వేదిక తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి అన్నారు. రాయలసీమలో సాగు త్రాగునీటి సమస్య ఎంతో నిగూఢంగా ఉందని సామాజిక బాధ్యత ఉన్న ప్రతి పౌరుడు ఈ సీమ నీటి విషయంలో అవగాహన కలిగి ఉండాలని సీమ వాసిగా నీటి ప్రాజెక్టుల విషయంలో అవగాహన లేకపోతే రాబోయే కాలంలో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని, ఇప్పటికే పశ్చిమ ప్రాంత ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతం కావాలని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు శ్రీ బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు . క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అండ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ అఖ్తర్ బాను మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముందుండి పోరాటం చేయాలని సమాజ మార్పుల స్త్రీల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైన తెలిపారు. జన విజ్ఞాన వేదిక సమత నాయకురాలు డాక్టర్ అరుణ మాట్లాడుతూ సత్తా ఉన్న సబ్జెక్టు ఉన్న వ్యక్తులు ఎవరు వాదనకు పోరాటానికి దిగరని చర్చకు సబ్జెక్టు పై మాట్లాడతారని అన్నారు. మహిళలు ఎప్పుడు అన్ని రంగాల్లో ముందు ఉంటారని ఏ పని ఇచ్చినా చిత్తశుద్ధితో చేసేది మహిళలే అని తెలిపారు. స్త్రీ పురుషులు వేరువేరని సమానం కాదని ఇద్దరు ప్రత్యేకమైన ఇందులో తేడా ఏమీ లేదన్నారు. డైట్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యా బోధన మరియు మార్గదర్శకాలు అనే అంశంపై మాట్లాడారు. అనంతరం రాయలసీమ సాగునీటి సమస్యలపై నాలుగు తీర్మానాలు ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు మహమ్మద్ మియా జిల్లా అధ్యక్షులు నాగరాజు ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి రాష్ట్ర నాయకులు శేషాద్రి రెడ్డి, సుదీర్ రాజు,యాగంటేశ్వరప్ప బాషా, కె.సి.రాముడు, సుజాత, ధనుంజయ్, దామోదర్, రామ లక్ష్మణ్, శ్రీరాములు, వీరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




# ఎద్దును ఢీ కొట్టిన రైలు.




**కేసముద్రం, జులై 06(నంది పత్రిక):** వేగంగా వెళుతున్న రైలు ఢీ కొట్టడంతో ఎద్దు మ ృతి చెందిన ఘటన మండలం లోని తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అప్ లైన్ లో వెళ్తున్న 428/11 వద్ద ఎక్స్ ప్రెస్ ఎద్దును ఢీ కొట్టడంతో రైలు కొన్ని నిమిషాల పాటు నిలిచింది. వెంటనే స్పందించిన రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎద్దును తొలిగించారు. రైలు ఇంజన్ ముందు భాగం (క్యాటిల్ గాడ్) విరిగినట్లు అధికారులు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం వేడుకలు





## మాతం ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

**బనగానపల్లె జూన్ 6 నందిపత్రిక** కర్బలలో జరిగిన యుద్ధంలో వీరమరణం చెంది అశువులుబాసిన మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్ వారి కుటుంబీకుల మృతికి సంతాప సూచకంగా బనగానపల్లె పట్టంణంలో జూన్ 27 న ప్రారంభమైన ముహర్రం వేడుకలు అదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసాయి. మధ్యాహ్నం ఒంటిగంటకు నవాబు కోటలో మల్లిస్ ప్రార్థనల అనంతరం స్థానిక దొర కోటనుంచి ప్రారంభమైన ఆలంల (పీర్ల) ఊరేగింపు పోస్టాఫీసు, ఆస్థానం, సర్కిల్ కార్యాలయం, పాతబస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రేగట్టున పీర్లను నీళ్లు చల్లి దట్టీలను ఒక ప్రత్యేక పేటికలో ఉంచటంతో ముగిసింది. స్థానిక నవాబు కోటనుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపులో షియా తెగకు చెందిన ముస్లింలు ఆలంల ఊరేగింపులో శోకగీతాలు అలపిస్తూ, ఎదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ మాతం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో నవాబు వంశీకులు నవాబ్ మీర్ ఫజల్ ఆలీఖాన్ ఆయన కుమారుడు మీర్ గులాం అలీఖాన్ వారి కుటుంబీకులు మాతం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం మొహారం వేడుకల్లో కొండపేట పెద్ద పీర్ల చావిడిలో పది రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పీర్లను, బీబీ ఫాతిమా పీర్లను జుర్రేరు గట్టున నిమజ్జనం చేసి దట్టీలపై నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రపరచటంతో ఆఖరి ఘట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి. ముహర్రం సంతాప సూచకంగా పట్టణంలో సినిమా హాళ్ళు బంద్ చేశారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం బనగానపల్లెలో ముహర్రం వేడుకలకు రూ.10 లక్షల నిధులు కేటాయించడమే కాకుండా, నవాబు వంశీకుల ఆధీనంలో ఉన్న ఆస్థానంలో ప్రారంభమైన అలంల కూచోబెట్టే ప్రారంభ వేడుకలు రాష్ట్ర ఆర్ అం బి శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి అధికార లాంఛనాలతో ప్రారంభించారు.తెలుగు రాష్ట్రాల్లో హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా హైదరాబాద్ తర్వాత అంతే ఘనంగా మాతం జరుపుకుంటు జరిగే ఈ వేడుకల్ని చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. సాయంత్రం మొహారం వేడుకల్లో కొండపేట పెద్ద పీర్ల చావిడిలో పది రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పీర్లను, బీబీ ఫాతిమా పిర్లను జుర్రేరు గట్టున నిమజ్జనం చేసి దట్టీలపై నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రపరచటంతో ఆఖరి ఘట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి.మొహారం షహదత్ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బనగానపల్లె అర్బన్, రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, నంద్యాల సిఐ ప్రభాకర రెడ్డిల పర్యవేక్షణలో బనగానపల్లె, అవుకు,నందివర్గం ఎస్సైలు దుగ్గిరెడ్డి, రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన మొహర్రం వేడుకలు....ఎస్సై మహమ్మద్ రఫీ.



**రుద్రవరం ప్రతినిధి జూలై 6 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలో మొహర్రం పండుగ సందర్భంగా నిర్వహించిన పెద్ద సరిగేతు, పీర్ల ఊరేగింపు కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కోటకొండ, ఎల్లావత్తుల, శ్రీరంగాపురం, బి.నాగిరెడ్డిపల్లె, ఆలమూరు, చిత్రేనిపల్లె, నరసాపురం, ఆర్ నాగులవరం , నల్లవాగుపల్లె, గ్రామాలలో ఊరేగింపు రూట్లలో పోలీసుపటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు శాంతియుతంగా పండుగను జరుపుకోవడానికి సహకరించారని తెలిపారు. ఎక్కడా కూడా డీజేలకు అనుమతి ఇవ్వలేదని, గుండం రోజున ప్రజలు జాగ్రత్తలు పాటించి వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. మరి కొన్ని గ్రామాల్లో సోమవారం జరిగే ఊరేగింపు కార్యక్రమాల్లో కూడా డీజేలు పెట్టకుండా, గుండాల దగ్గర జాగ్రత్తలు పాటిస్తూ మొహరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సూచించారు.



## రైతుల ప్రభుత్వం- కూటమి ప్రభుత్వం



**పాములపాడు జులై 6 (నంది పత్రిక)–:** నందికొట్కూరు ఎమ్మెల్యే శ్రీ గిత్త జయసూర్య గారితో కలిసి బనకచర్ల కాంప్లెక్స్ నుంచి తెలుగుగంగ, కేసి కెనాల్స్ కు నీటిని విడుదల చేసిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి నీటి విడుదలకు విచ్చేసిన గౌరవ శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికి రైతులు, ఎన్డీయే కూటమి నాయకులు, గత ఏడాదికంటే 21 రోజుల ముందుగానే పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల నుంచి రాయలసీమకు సాగునీటిని అందిస్తున్నాం, వైసీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, కనీసం గేట్లకు గ్రీసుకు కూడా నిధులు ఇవ్వలేదు.. ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెట్టాం ఈ కార్యక్రమంలో రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా తొలి ఏకాదశి వేడుక

### యాగంటి క్షేత్రానికి పాదయాత్రగా మహిళా భక్తుల తీర్థ కలశయాత్ర

**బనగానపల్లె జులై 6 నందిపత్రిక** తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని దేశం. పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని బనగానపల్లె మండలంలోని శ్రీహట్టి మునిస్వామి దేవస్థానం నుంచి యాగంటి క్షేత్రానికి పెద్ద ఎత్తున మహిళలు తలపై తీర్థ కలశాలు ఉంచుకుని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం వరకు తీర్థకళశ పాదయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం శ్రీ హాట్టిముని స్వామి దేవస్థానం నిర్వాహకుడు వి హెచ్ పి సంఘటన కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు, గీతాభజన భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తీర్థకలశ యాత్రలో మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తలపై తీర్థ కలశాలను ఉంచుకొని హట్టిమునిస్వామి ఆశ్రమం నుంచి 'ఓంనమో భగవతే ఉమామహేశ్వరాయ' అంటూ శివనామాన్ని జపిస్తూ పాదయాత్రగా పట్టణంలోని సుంకులమ్మ దేవాలయం, జుర్రేరు వాగు బ్రిడ్జి,ఆంజనేయస్వామి దేవాలయం, పెట్రోల్ బంక్ కూడలి, యాగంటిపల్లె, సాదుకొట్టాం మాదాసుపల్లె, పాతపాడు గ్రామాల మీదుగా సుమారు 15 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మధ్యాహ్నం యాగంటి క్షేత్రం చేరుకున్నారు. క్షేత్రంలో గరగుడిలో స్వయంభూగా వెలసిన ఆదిదంపతుల విగ్రహనికి తీర్థకళాశాలతో తెచ్చిన జలంతో ప్రత్యేక అభిషేకాలు చేసారు. యాత్ర అనంతరం కలశయాత్రలో పాల్గొన్న భక్తులకు స్థానిక శ్రీ ఉమామహేశ్వర స్వామీ నిత్యాన్నదాన సత్రం ఇతర అన్నదాన సత్రాలు వారు బోజన సదుపాయాలు కల్పించారు.



## జాతీయవాద దార్శనికులు డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ.



**కేసముద్రం, జులై 06(నంది పత్రిక):** కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్ లో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సెంటర్, వెటర్నరీ హాస్పిటల్ లో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ నేత ృత్వంలో మొక్కలు నాటి, డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ సమైఖ్య భారతావని కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, గాంతి వెంకట్ రెడ్డి, దొమ్మటి దేవేందర్, జాటోత్ నరేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్, సింగంశెట్టి మధు, లక్కాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి: కన్వీనర్ త్రిలోక్నాథ్



**అమరాపురం నంది పత్రిక) జులై 06:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు స్థానిక వైయస్సార్ కూడలి నందు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అమరాపురం మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ జులై 8న మండలంలోని వైయస్సార్ కుటుంబ సభ్యులు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వాడు మెంబర్లు, మాజీ డీలర్లు, ఇతర ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు అందరూ మంగళవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు హాజరై అభిమాన వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఈ నెల 7, 8వ తేదీలలో ఇంచార్జ్ మంత్రి జిల్లాకు రాక.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి** వైఎస్ఆర్ కడపచీఫ్ బ్యూరో,జూలై 6: నంది పత్రికజిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు జిల్లా వెనుకబడిన తరగతుల మరియు చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత ఈ నెల 7 మరియు 8వ తేదీలలో జిల్లా పర్యటనకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేదీ ఉ.7.00 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పులివెందులకు బయలు దేరి ఉ.8.00 గంటలకు పులివెందుల టిడిపి పార్టీ ఆఫీస్ చేరుకొని పార్టీ ఆఫీస్ కార్యాలయం నందు ఉ. 8 నుండి 9 గంటల వరకు స్థానిక ప్రజాప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం లింగాల మండలానికి బయలుదేరి వెళ్లి ఉ.9:30 నుండి మ.1.00 గంటల వరకు సుపరిపాలనలో తొలి అడుగు( %ఇశీశీత్‌ శీ ఇశీశీతీ ఖఝతీవఅవంం జూతీశీస్త్రతీఖఎ%) కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం ఒంటి గంటకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహముకు బయలుదేరి మ.2.30 గంటలకు చేరుకుంటారు. విరామానంతరం మధ్యాహ్నం 2.55 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని సా.4.00 గంటల వరకు పిజిఆర్ ఎస్ హాలు నందు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.సమావేశం ముగిసిన తర్వాత సా 4.00 గంటలకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహము చేరుకొని సా.5.00 గంటల నుండి 6.30 గంటల వరకు కడప నగరం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకొని స్థానిక ప్రజా ప్రతి నిధులతో సమావేశమై రాత్రికి బస చేస్తారని తెలిపారు.

8వ తేది ఉ.7:35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలానికి ఉ.8 గంటలకు చేరుకొని, ఉ.9:35 గంటల వరకు చెన్నూరు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం ఉ.10 గంటలకు కడప జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు బయలుదేరి, అక్కడికి చేరుకొని ఉ.10:30 నుండి మ.3:30 వరకు పి జి ఆర్ ఎస్ హాలు నందు జిల్లా



సమీక్షా సమావేశం నందు పాల్గొంటారని.అనంతరం మ.3.35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహము నుండి బయలుదేరి సా.4.00 గంటలకు రోడ్డు మార్గాన గుంటూరులోని మంత్రి నివాసానికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి: సర్పంచ్ వాగేష్



**అమరాపురం నంది పత్రిక జులై 06:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు స్థానిక వైయస్సార్ కూడలి నందు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ జులై 8న మండలంలోని వైయస్సార్ కుటుంబ సభ్యులు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వాడు మెంబర్లు, మాజీ డీలర్లు, ఇతర ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు అందరూ మంగళవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు హాజరై అభిమాన వైయస్సార్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

## ఉత్సవమూర్తులకు తిరుమంజనం సేవ

**మహానంది జూలై 06 (నంది పత్రిక)–** మహానంది పుణ్యక్షేత్రంలో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి వేద పండితులు,అర్చకులు ఉత్సవమూర్తులకు తిరుమంజనం సేవ నిర్వహించారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి,శ్రీ సీతా సమేత కోదండ రామ లక్ష్మణ,హనుమంత స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం, ద్రవ్య పూజ, అభిషేకాలు, అలంకార హారతి పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివార్లకు ఏకాదశి సందర్భంగా కేవలం ఫల నివేదన సమర్పించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు... కూటమి ప్రభుత్వ ఘనతలను ప్రజలకు వివరించిన మంత్రి ఆనం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి వంటి కీలక హామీలను కూడా నెరవేరుస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# పోతిరెడ్డిపాడు నుండి సాగునీటి విడుదల.





## బానకచర్ల వల్ల తెలంగాణకు నష్టం లేదు .... మంత్రి బిసి జనార్దన్ రెడ్డి. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... గిత్త జయసూర్య.

**జూపాడుబంగ్లా జూలై: 6 :( నంది పత్రిక)** జూపాడు బంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి తాగు ,సాగు నీటిని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,ఎంపీ బైరెడ్డి శబరి ,నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఐదవ గేటు ద్వారా క్రిందికి సాగు తాగు నీటిని ఆదివారం ఎస్ఆర్ఎంసిలోకి విడుదల చేశారు. ఈ సందరరేగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి చీరే సారే సమర్పించారు. అనంతరం రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవడంతో శ్రీశైలం జలాశయము నందు 878 అడుగులకు నీటిమట్టం చేరడంతో రాయలసీమ రైతాంగానికి సాగు తాగునీరు అందించేందుకు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుండి 20 క్యూసెక్కుల నీటిని ఎస్సార్ ఎం సి కి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నీటిని బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగంగ ,ఎస్సార్ బీసీ లకు సాగు తాగు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అలాగే గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగు తాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్య వైఖరి ఫలితంగా సాగునీటి ప్రాజెక్టులు పడకేశాయన్నారు. మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్కు పడ్డ గండిని పూడ్చేందుకు 30 కోట్లు అప్పట్లో ఖర్చయ్యేదని ఆ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా నేడు రూ.100 కోట్ల నుండి రూ .150 కోట్లకు ఖర్చు అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. అయినప్పటికీ త్వరలోనే గండిని పూడ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామన్నారు. బానకచర్ల వల్ల తెలంగాణకు నష్టం ఏమీ లేదన్నారు. కేవలం మిగులు జలాలను మాత్రమే వాడుకోవడం జరుగుతుందన్నారు. బానకచర్ల వల్ల రాష్ట్రం రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని ఆయన అన్నారు. అయితే కొందరు రాజకీయాల కోసం మాత్రమే ఈ ప్రాజెక్టుపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల పై దృష్టి సారించిందన్నారు. అనంతరం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

ఇప్పటికే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ పొగాకు ,మామిడి తదితర పంటల రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు సాగునీరు తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ , పగి డ్యాల మండల కన్వీనర్ పలు చాని మహేశ్వర్ రెడ్డి ,గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మందటి వెంకట సుబ్బారెడ్డి ,మైనార్టీ నాయకులు జమీల్ ,మాజీ కౌన్సిలర్ మూర్తి జావలి , పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, జిల్లా ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. నందికొట్కూర్ రూరల్ సిఐ టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.





## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



**అమరాపురం నంది పత్రిక) జులై 06:** మండల పరిధిలోని శైవ క్షేత్రం హేమావతి గ్రామం నందు ప్రసిద్ధి వాంచిన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామికి ఆదివారం వైకుంఠ ఏకాదశి సందరరేగా స్వామివారికి విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం మరియు ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించినట్లు తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి పండుగ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవతో త్రాగునీరు మరియు కాల కృత్యాల మరుగుదొడ్లు తదితర సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తెలిపారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



**బనగానపల్లె జులై 6నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివృద్ధికై నంద్యాల వాస్తవ్యులు %వీ%. రితేష్ రెడ్డి ( నవోదయ కాంట్రాక్టర్ ) వారి కుటుంబ సభ్యులు రూ. 25,000/- చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

## తిరుమల అన్నప్రసాద కేంద్రంలో ఇకపై రాత్రివేళ కూడా వడలు వడ్డింపు

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఓ శుభవార్త అందించింది. ఇప్పటివరకు కేవలం మధ్యాహ్న భోజనంలో మాత్రమే అందిస్తున్న వడలను ఇకపై రాత్రి భోజన సమయంలో కూడా వడ్డించాలని నిర?యించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందించే భోజనంలో ఈ కొత్త మార్పును అమలు చేయనున్నారు. భక్తుల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, వారికి మరింత సంతృప్తికరమైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## శ్రీ కామేశ్వరి అమ్మవారికి 23 తులాల వెండి లక్ష్మీకాసుల హారం విరాళం



**మహానంది జులై 06 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రొద్దుటూరుకు చెందిన గంగి వెంకటసుబ్బయ్య , వెంకటసుబ్బమ్మ దంపతులు 23 తులాల వెండి లక్ష్మీకాసుల హారంతో పాటు పట్టు వస్త్రాలు అందించినట్లు ఆలయ ఏఈఓ ఎర్రమల మధు,ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి తెలిపారు.ఈ మేరకు వారు కార్యాలయానికి చేరి హారం,పట్టు వస్త్రాలు అందించగా దాతలకు స్వామి,అమ్మవారి ప్రసాదాలు అందించి సన్మానించారు. మరియు వినుకొండ వడ్డెంగుంట గ్రామానికి చెందిన మిలియంపల్లి సాన్విక గోసంరక్షణ నిధికి రూ 10,116/- భక్తితో సమర్పించారు.

## యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### మొదటి ఏడాదిలోనే 5.50 లక్షల ఉద్యోగాలు కల్పనకు కృషి

### ఈనెల 13న తణుకులో మెగా జాబ్ మేళా నిర్వహణ

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

**తణుకు చీప్ బ్యూరో జులై 6 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరుమెల్లి రాధాకృష? పేర్కొన్నారు. మొదటి ఏడాదిలోనే దాదాపు రూ. 9.50 లక్షల కోట్లు పెట్టుబడితో సుమారు 5.50 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఆదివారం తణుకులోని కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష? మాట్లాడారు. ఎమ్మెల్యే రాధాకృష? మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే పెట్టుబడును సాధించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో ఎంతోమంది పారిశ్రామికవేత్తలు భారీ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు రావడం విశేషమని అన్నారు.




## రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి..

### డీఎస్పీ కే ప్రమోద్

### దానాలలో కెల్లా రక్తదానం గొప్పది: డీఎస్పీకే ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 6 నంది పత్రిక** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ మొదటి వార్షికోత్సవం సందరరేగా నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తల సేమియా, చిన్నపిల్లలు గరిణీ స్త్రీల కోసం రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందరరేగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో డీఎస్పీ కే ప్రమోద్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణ ఎస్ఐ నగిన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను ఎస్సై అభినందించారు .అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందరరేగా కమిటీ అధ్యక్షులు హుస్సేన్ సభ్యులు ఎస్సై నగీనాను శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ప్రజ్ఞా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డినంద్యాల బ్లడ్ సెంటర్ మేనేజర్ బ్లడ్ అచ్చు,ఉపాధ్యక్షుడు చంటి, సెక్రెటరీ శివ ట్రెజరీ హరీశ్ సుబ్బారెడ్డి దూదేకుల బాబుసభ్యులుఇమ్రాన్,నజీర్, బబ్లూ పాల్గొన్నారు



## మహానంది పుణ్యక్షేత్రంలో ఆలయ శుద్ధి కార్యక్రమం



**మహానంది, జూలై 06 (నంది పత్రిక) -** మహానంది పుణ్యక్షేత్రంలో ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం క్షేత్రంలోని గరాలేయం, అంతరాలయం, ముఖమండపం, మండపాలు, ధ్వజస్తంభం, రాజగోపురంతో సహా అన్ని గోపురాలను విశేషమైన మూలికా ద్రవ్యాలతో ఆలయ శుద్ధి చేశారు.భక్తుల సహకారాలతో ఆలయం శుద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

## రాయలసీమకు సాగునీటి ప్రవాహం ప్రారంభం, బనకచర్ల నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త జయసూర్య





**నంది పత్రిక వెలుగోడు:** రాయలసీమ సాగునీటి అవసరాలపై కృషి చేస్తూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో కలిసి ఆదివారం బనకచర్ల కాంప్లెక్స్ నుండి తెలుగుగంగ, కేసి కెనాల్స్ కు నీటిని అధికారికంగా విడుదల చేశారు.ఈ సందరరేగా రైతులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు ఎమ్మెల్యేలను ఘనంగా స్వాగతించారు.బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ: "గత ఏడాదికంటే 21 రోజుల ముందుగానే పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల నుండి సాగునీటిని రాయలసీమకు అందించగలగడం ఒక మైలురాయి. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ వల్ల సాధ్యపడింది." అలానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ, గతంలో గేట్లకు గ్రీసు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేదు అన్నట్టు వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి సాగునీటి ప్రాజెక్టులను తిరిగి గాడిలో పెట్టామని, రైతులకు సరిపడ నీరు సమయానికి అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం రాయలసీమ రైతులలో ఆశాజ్యోతి నింపిందిగా మండల వ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి వ్యవసాయం, నీటిపారుదల రంగాల్లో ప్రాధాన్యత పెంచుతూ, ప్రజల భవిష్యత్తుకు దోహదపడే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రాంతీయ అధికారులు, గ్రామస్తులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐదు సంవత్సరాలు కష్టపడిన బత్యాలకే టీడీపీ ఇంచార్జి ఇవ్వాలి

## శ్రీ శీతల గంగమ్మకు 216 కొబ్బరికాయలు

**సిద్ధవటం నంది పత్రిక జూలై 6** రాజంపేటలో గత ఐదు సంవత్సరాలు ఎవరైతే కష్టపడ్డారో వాళ్ళకే రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలని మాధవరం వన్ శీతల గంగమ్మ తల్లికి 216 కొబ్బరికాయలు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మొక్కు తీర్చుకున్నారు సిద్దవటం మండలం మాధవరం వన్ లో ఎన్నారై చంద్ర ఆధ్వర్యంలో శీతల గంగమ్మకు 216 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు ఈ సందరరేగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాజంపేటలో ఉన్న గందరగోళ పరిస్థితి ఎప్పుడు లేదని దానికి కారణం గత ఐదు సంవత్సరాలు రాత్రి, పగలు కష్టపడిన బత్యాలకు టికెట్ ఇవ్వకపోవడమే అని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రమంతా గెలిచినా కచ్చితంగా గెలిచే రాజంపేట ఓడిపోవడం దురద ృష్టమని అన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సుగవాసి సుబ్రమణ్యం తిరిగి రాయచోటికి వెళ్లిపోయారు కాబట్టి చివరి నిమిషంలో టికెట్ చేజారిన బత్యాలకు ఇంచార్జి ఇవ్వాలని, ఆయనకు ఇంచార్జి ఇస్తే పార్టీ రాజంపేటలో తిరిగి బలపడుతుందని శాశ్వత ఇంచార్జి బాధ్యతలు బత్యాల చెంగలరాయుడుకు ఇవ్వాలని పలువురు అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య,భగవాన్ సహాయ రెడ్డి, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, కూటమి యువ నేత శ్రీకాంత్, మన ఊరి స్వఛరేద సేవా సంస్థ చైర్మన్ రవికుమార్,మండల టిడిపి అధ్యక్షులు హరి, ఒంటిమిట్ట మండల టిడిపి నేత కిరణ్ స్వామి, జిలాని భాష, పుత్త సుధీర్ తదితర మండల టిడిపి నేతలు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**అమరావతి చీఫ్ బ్యూరో జులై 6 నంది పత్రిక** ఆదివారం ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మర్యాద పూర్వకంగా వారితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురుంచి ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు,సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రికి నరేంద్ర వర్మ తెలియచేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మరియు రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారీగా చెప్పట్టే రూ. 97,18,00,000/- ల అభివ ృద్ధి కార్యక్రమాల మీద సిద్ధం చేసిన ప్రణీలికలను మరియు ప్రతిపాదానలను ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే %ా%4 లో భాగంగా బాపట్ల పట్టణం లోని బెతని కాలినిలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమ శ్రీ లను నరేంద్ర వర్మ దత్తత తీసుకున్న విషయం ని ప్రస్థావించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.



## ఘనంగా ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం



**అమరాపురం నంది పత్రిక జులై 06**: మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం ప్రాంగణం నందు డిప్యూటీ ఇన్చార్జి ఎంపీటీవో సుధాకర్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్రామీణ అభివ ృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లో ముఖ్య అతిథులుగా ఏపీఓ శివన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలోనే గ్రామం ఎప్పుడైతే అభివ ృద్ధి చెందుతుందో అప్పుడే దేశం అభివ ృద్ధి చెందుతుందని ఏపీఓ శివన్న తెలిపారు. ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గ్రామ అభివ ృద్ధికి తమ వంతు గ్రామీణ అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం వేలాది రూపాయలను హెచ్చిస్తుందని ఆయన తెలిపాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వాటిని అమలుపరిచే దిశలో అందరమూ క ృషి చేయాలని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ముత్యాలప్ప, తెదేపా మహిళ మండల నేత లక్ష్మీదేవి, విజయమ్మ, సీసీ గోపాల్, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు



**నంది పత్రిక గడివేముల** పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కె.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డిలి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులి కార్యకమంలో కె.బొల్లవరం టీడీపీ నాయకురాలు గడివేముల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి బత్తుల సుభద్రమ్మ గారి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివ ృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు బత్తుల ప్రతాప రెడ్డి గారు, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు తలారి బాలచంద్రుడు గారు, బూత్ ఇంచార్జి లు మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# పంటల బీమాపై రైతులకు అవగాహన



**మహానంది జూలై 06 (నంది పత్రిక):-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా వారోత్సవాల్లో భాగంగా నంద్యాల జిల్లాలోని పలు మండలాలలో బీమా ప్రతినిధులు తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పాణ్యం,బనగానపల్లె మండలాల్లో బీమా అవగాహన కల్పించారు.పత్తికి ఎకరాకు 1600,అరటికీ ఎకరాకు 2750 రూపాయలు,వేరుశనగకు 560 రూపాయలు చెల్లించి బీమా పొందవలసిందిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సునీల్ తెలిపారు.ప్రీమియం చెల్లించడానికి ఆఖరి తేదీ ఈనెల 15 కావున అందరూ ప్రీమియం చెల్లించి బీమా పొందవలసిందిగా ఆయన కోరారు.ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ బుక్ ,భూమి పాస్ బుక్ ,పంట వేసినట్టు ధ్రువీకరించే పత్రము కావాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు వినయ్ , పవన్,నరేంద్ర,రైతులు పాల్గొన్నారు.

## శ్రీమద్భవద్గీతపై విద్యార్థులకు వక ృత్వ పోటీలు



**సిద్ధవటం నంది పత్రిక జూలై 6** మండలంలోని మాధవరం వన్ గ్రామపంచాయతీ లోని శ్రీ భద్రాద్రి భావనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకుని శ్రీమదవే గీత 12వ అధ్యాయము భక్తి యోగం పై విద్యార్థిని విద్యార్థులకు వక ృత్వ పోటీలను నిర్వహించారు సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు వక ృత్వ పోటీలకు దాదాపు 50 పనికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ త ృతీయ బహుమతులను అందజేశారు ఈ సందరరేగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ శ్రీమద్ భగవద్గీత విద్యార్థులచే మారుమూల గ్రామాలలో విస్తరింప చేయాలని తొలి ఏకాదశి రోజునే ఈ వక్రత్వపు పోటీలను నిర్వహించామన్నారు అనంతరం భక్తులచే విషు? సహస్రనామ సామూహిక పారాయణ కార్యక్రమాలు, గోవింద నామాలు చదివారు ఈ కార్యక్రమంలో శ్రీమద్ భగవద్గీత ఆధ్యాత్మికవేత్త సుబ్బారెడ్డి, విషు? సహస్రనామ పారాయణము సంఘ సభ్యులు రాఘవేంద్రం, ఆధ్యాత్మిక భక్తుడు చంద్రశేఖరు, రిటైర్డ్ తహసిల్దార్ జయన్న, ఉపాధ్యాయుల రూప, కడపకు చెందిన ఆర్యవైశ్య వ ృద్ధాశ్రమం నుంచి, కడప ఆకుల వీధి శ్రీ రామాలయం నుంచి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మద్దిలేటి స్వామికి శయన ఏకా దశి వేడుకలు.



**బేతంచెర్ల జులై 06 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న,ప్రముఖ వైష?వ పుణ్య క్షేత్రం,లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు, వెలసిన శ్రీమద్దులేటీ స్వామి వారికి శయన ఏకాదశి వేడుకలు ఆదివారం నాడు ఉప కమీషనర్ %ు% శ్రీ మద్దులేటీ స్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారి డి. రామాంజనేయులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# నేడు శ్రీ వైష్ణవి హాస్పిటల్ లో ఉచిత గుండె వైద్య శిబిరం

## శ్రీ వైష్ణవి హాస్పిటల్ అధినేత : డాక్టర్. కే . శ్రీ రాఘవ. (కిమ్స్ హాస్పిటల్)



**డోన్ జూలై 06 నంది పత్రిక** డోన్ పట్టణంలోని కంబాలపాడు రోడ్డు సర్కిల్లో గల శ్రీ వైష?వి హాస్పిటల్ నందు నేడు అనగా సోమవారం డోన్ నియోజకవర్గ ప్రజల కోసం శ్రీ వైష?వి హాస్పిటల్ , కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వారు సంయుక్తంగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష?వి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ శ్రీ కె. రాఘవ పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తమ శ్రీ వైష?వి హాస్పిటల్ ను ఆదరిస్తున్న డోన్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో తాము, కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సంయుక్తంగ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, గుండె కు సంబందించిన టుడిఎకో తోపాటు టెస్టు ఉచితంగా చేస్తున్నామని, ఈ అవకాశాన్ని డోను, బేతంచర్ల, ప్యాపిలి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్రికాముఖంగా కోరారు. అలాగే ఇకనుండి ప్రతినెలా మొదటి సోమవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు . ఉచిత వైద్య శిబిరంలో చికిత్స తీసుకోదలచిన వారు నేటి ఉదయం 9 గంటల లోపు ఈ నెంబర్లకు 08516-295555,6309766163 ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్. హితేష్, హుస్సేన్, రజోక్ యాదవ్ కోరారు.

## వెలుగోడులో భారీ అగ్నిప్రమాదం, లక్షల రూపాయల నష్టం..



**నంది పత్రిక వెలుగోడు:** పట్టణంలోని సిపి నగర్లో అర్ధరాత్రి తీవ్రమైన అగ్నిప్రమాదం చోటుచేసుకుని భారీ ఆస్తినష్టం కలిగించింది. ఈ ప్రమాదం జయరాజు అనే వ్యక్తికి చెందిన కార్పెంటర్ షాపులో చోటుచేసుకుంది. షాపులో ఉన్న టేకు, పలాస వంటి విలువైన కర్రతో తయారు చేసిన గ ృహోపకరణాలు, వర్క్ షాప్కు సంబంధించిన మిషనరీలు మరియు షెడ్ పూర్తిగా మంటలకు గురై బూడిదయ్యాయి. అని యజమాని వివరించగా, రూ.15 లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించి ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. “జీవితం నిబ్బరంగా కొనసాగించేందుకు మా వర్క్ షాప్ ఇది పూర్తిగా బూడిద అయింది. ప్రభుత్వం నుంచి తగిన నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాం”అని బాధితుడు జయరాజు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్ కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు

**-13 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి పోటీలు**

**-ప్రారంభించిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష్ణ**

**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2,3వ తేదీలలో మచిలీపట్నంలో నిర్వహించనున్న 13 సంవత్సరాల లోపు బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్ల క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం ఆదివారం నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో,స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి క ృష? సాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్ అతిథులుగా పాల్గొని చెస్ బోర్డు పై పావులను కదిలించి పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో 100 మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.ఈ సందరరేగా డాక్టర్ రవిక ృష? మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. చదరంగం క్రీడ మెదడు ను పదను పెట్టి బాలల మేధో సంపత్తి పెంచుతుందని అన్నారు.తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.నెరవాటి క ృష? సాయి రోహిత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.తమ పాఠశాలలో చదరంగం పోటీలను నిర్వహించడానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి క ృష? సాయి రోహిత్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఏ.వో. డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.




# వైసీపీ ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

**సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**



**మహానంది జూలై 06 (నంది పత్రిక):-** ‘ సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమం మహానంది మండలం తమ్మడపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ప్రతి ఇంటికి వెళ్లి, వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల టిడిపి అధ్యక్షులు కంచర్ల శివశంకర్,తెలుగుగంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ నరాల మౌలిశ్వర్ రెడ్డి, ఆర్.ఎస్ గాజులపల్లి సర్పంచ్ అస్లాం భాషా,మండల టీడీపీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు జనార్దన్ రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**అమరాపురం నంది పత్రిక జులై 06:** మండల కేంద్రంలోని స్థానిక గొల్ల హట్టి పరిసర ప్రాంతాలలో పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ మరియు వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ తెదేపా అధ్యక్షుడు ఎంజారప్ప, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్, బూత్ ఇంచార్జ్ నాగన్న, ఈ షాప్ మంజునాథ్, జాలి బావి ఈరలింగప్ప, సీనియర్ నాయకులు కాంతా రాజు, మంజునాథ్, దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్.





## ఏపీ పోలీస్ ఈగల్ వింగ్ హెడ్, ఐజి శ్రీ ఆకే. రవి కృష్ణ

**విజయవాడ చీఫ్ బ్యూరో జులై 6 నంది పత్రిక** మాదకద్రవ్యాలైన నల్లమందు,గంజాయి, కోకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత విద్యార్థులు నిర్వీర్యమైపోతున్నారని ఏపీ ఈగల్ హెడ్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్కే రవిక ృష? ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం భారతీయ విద్యా భవన్, బొమ్మిడాల శ్రీక ృష?మూర్తి ఆడిటోరియం నందు ఏర్పాటుచేసిన " డ్రగ్స్ నివారణ – యువతకు అవగాహన" సదస్సుకు హాజరైన ఆకే రవి క ృష? ప్రసంగిస్తూ నేటి సమాజంలో జరుగుతున్న నేరాలలో మత్తు పదార్థాల వలన మాదక ద్రవ్యాల వలన జరుగుతున్న నేరాలు అధికంగా ఉన్నాయని వీటిని అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసినదని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు గంజాయి సాగు చేస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకుని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈగల్ వింగ్ పనిచేస్తుందని శ్రీ ఆకే. రవి క ృష? తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాలను అధిక శాతం లో వినియోగిస్తున్న వారు ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఉండటం దురద ృష్టకరమని, దీనిని నివారించే నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన కలుగు దుష్పరిణామాలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను వినియోగించినా, అక్రమ రవాణా చేసిన వారి మీద కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి శ్రీ రామచంద్ర రాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు గురవుతున్న యువత లో మార్పు తెచ్చి బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈగల్ వింగ్ హెడ్ శ్రీ ఆకే రవి క ృష? గారు ప్రత్యేక చొరవతో శ్రమిస్తున్నారని వారి క ృషి అభినందనీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఈగల్ వింగ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులలో పరివర్తన తెచ్చేందుకు క ృషి చేయనున్నట్లు రాజు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ వింగ్స్ ద్వారా ఇటువంటి సామాజికహిత కార్యక్రమాలను నిర్వహిస్తామని, తద్వారా కళాశాల స్థాయి నుంచే విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి అవకాశం కలుగుతున్నదని తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను వాడుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురద ృష్టకరమని, తల్లిదండ్రులు నిరంతరం తమ పిల్లల ప్రవర్తన, అలవాట్లపై ప్రత్యేక ద ృష్టి పెట్టి క్రమశిక్షణగా మెలుగు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్తు పదార్థలు చాలా సులువుగా అలవాటు అవుతాయని మానటం చాలా కష్టంగా ఉంటుందని దీనిని ద ృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాల్లో కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి వారిలో మార్పు వచ్చే విధంగా ప్రయత్నం చేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ సందరరేగా మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఐజి ఆకే. రవిక ృష? ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్ బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతిని వెలిగించిన చీఫ్ విప్ జివి , ఎంపీ లావు





**వినుకొండ చీఫ్ బ్యూరో జులై 6 నంది పత్రిక**

తొలి ఏకాదశి పర్వదినం సందరరేగా శ్రీ రామలింగేశ్వర స్వామి కొండపై శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖండ జ్యోతిని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులుజివి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు వెలిగించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అఖండ జ్యోతిని పూజించడం వలన ప్రజలకు ఎంతో శుభం జరుగుతుందని తెలిపారు. అఖండ జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల ఒత్తితో ట్రస్ట్ వారు తయారు చేయడం ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. తమిళనాడులోని

అరుణాచలం సమీపంలో తిరువణామలై వద్ద 72 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి మాదిరి గత నాలుగేళ్లగా వినుకొండ కొండపై ఏర్పాటు చేయడం ఎంతో విశేషం అన్నారు. అఖండ జ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా కొండపైకి తరలిరావడం సంతోషక రమన్నారు.

ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినం రోజు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

## సంపూర్ణ మద్దతు ఏఐకేఎస్

**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 6** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతంగా హక్కుల సాధనకై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 9న దేశవ్యాప్త సా ర్వత్రిక సమ్మె కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) సంపూర? మద్దతు తెలుపుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కేసు జబ్బర్ తెలిపారు. అనంతరం ఆదివారం రోజున సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ముఖ్యుల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని పంపన్న గౌడ్, కే సి జబ్బర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం గత పదకొండు సంవత్సరాలుగా కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని, ఢిల్లీ నగరంలో రైతులు మద్దతు ధర చట్టం కోసం 13 మాసాలుగా రైతులకు ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందని వారు గుర్తు చేశారు. కార్మికులు అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు కోడ్ లను ఏర్పాటు చేసి



కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తున్నారని,మోడీ పాలనను గమనిస్తే పూర్తిగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నాడని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధన కోసం, రైతుల సం క్షేమం కోసం, అన్ని వర్గాల ప్రజల అభివ ృద్ధి కోసం, మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక స మ్మెను ఈ నెల 9న జయప్రదం చేయాలని, సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులతో, రైతులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ యాదవ్,

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మార్వో ని కలిసిన మదిరే వీరేష్



**ఆదోని ప్రతినిధి,జులై 6,నంది న్యూస్ :** ఆదోని నియోజకవర్గం లో ఉన్న ప్రతి గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మార్వో చర్యలు చేపట్టాలని ఎస్సీ సెల్ నాయకులు మధిరే వీరేష్ అన్నారు. ఆదోని ఎమ్మార్వోగా నూతన బాధ్యతలు చేపట్టిన రమేష్ ను వీరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వీరేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న ప్రజల యొక్క ప్రధాన సమస్య అయినటువంటి అడంగల్,ఆర్ఓఆర్ సమస్యలను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని అందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు నిత్యం వందలాది సంఖ్యలో ఎమ్మార్వో కార్యాలయానికి వస్తున్నారని, వచ్చే వారికీ కార్యాలయంలో త్రాగునీటి వసత కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా దళితులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పైన ప్రత్యేక ద ృష్టి ఉంచాలని ఆయన కోరారు

# ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నందిపత్రిక) జూలై 6 :** కుప్పం పట్టణం మోడ్రన్ కాలనీ, దలవాయి కొత్తపల్లి ప్రాంతాలలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందరరేగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి తిరుమగళ్, డీకేపల్లి యూనిట్ ఇంచార్జ్ నబి, బూత్ కన్వీనియర్ గనివుల్లా, కో కన్వీనర్ అంజద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మైనారిటీ యూత్ అధ్యక్షులు అస్లాం, స్థానిక మహిళ అధ్యక్షురాలు షహనాజ్, నాయకులు సోమశేఖర్, ఫరూక్, సమీర్, ఫైరోజ్, ఆర్ముగం, షణ్ముగం నాయుడు, డీకే పల్లి మణి, ఇరానే, ప్రకాష్, రవి, సురేష్, స్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం

### రాష్ట్రం నలుమూలలనుండి భారీగా తరలివచ్చిన కార్యదర్శులు


### పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి : మంత్రి ఎన్ ఎం డి ఫరుక్



**నంద్యాల :** ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాష్ట్రస్థాయి సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి గౌరవ ఎన్ఎండి. ఫరూక్ గారు న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పైన మంత్రి సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో కానీ, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వర్యుల వారి ద ృష్టికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. రవికుమార్, జనరల్ సెక్రెటరీ బెనహర్, ట్రెజరర్ డి శేషన్న మరియు వివిధ జిల్లాల నుంచి కార్యదర్శులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ వారు రాష్ట్రంలో ఉన్న ఇతర పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో మాట్లాడి త్వరలో జే ఏ సి ఏర్పాటు చేసుకొని పంచాయతీ కార్యర్శుల సమస్యల పైన కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేసినారు. ఈ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో నంద్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు.నంద్యాల జిల్లా కార్యవర్గం వివరాలు:ప్రెసిడెంట్: యశ్వంత్ కుమార్ జనరల్ సెక్రెటరీ: . వెంకటేశ్వర్లు ట్రెజరర్: .అంకన్న అసోసియేట్ ప్రెసిడెంట్: జమాలయ్య, వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్: అబ్దుల్ సలాం . సుంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రైతే నా దైవం అధిక దిగుబడును మా లక్ష్యం

## జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కె, కిరణ్ కుమార్



**ఎమ్మిగనూరు నంది పత్రిక జులై 6** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలోని కలగట్ల, నాగలాపురం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఫీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%–22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, శేఖర్ కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# బుట్టా రేణుక కి, బుట్టా శివ నీలకంఠ కి

## ధన్యవాదాలు తెలియజేసిన 22 బి.సి కుల సంఘాల నాయకులు





ఎమ్మిగనూరు నంది పత్రిక జూలై 6 ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక కి మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి ఎమ్మిగనూరు 22 బి.సి కుల సంఘాల నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు 22 బిసి కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో హిందూ స్మశాన వాటికలో కబ్జా చేసిన స్థలాన్ని బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ ప్రత్యక్షంగా పరిశీలించి కబ్జాకు గురైన స్థలాన్ని ప్రత్యేక శ్రద్ధ చూపించి మున్సిపల్ కౌన్సిల్లో రద్దుపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుట్టా రేణుక మాట్లాడుతూ 22 కులాల హిందూ స్మశాన వాటిక కబ్జా కాబడిన స్థలం కౌన్సిల్లో రద్దు పరిచినందుకు చాలా సంతోషంగా ఉందని, ఎమ్మిగనూరు నియోజవర్గ అభివ ృద్ధికి మేము ఎల్లవేళలా ప్రతిపక్షం సహకరిస్తుందని, అధికారపక్షం హిందూ స్మశాన వాటికకు సహకరించాలని,లేనిపక్షంలో మేము ఎల్లవేళలా సహకరి స్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,జిల్లా బిసి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, 15వార్డు ఇంచార్జ్ ఫయాజ్ 22 బి.సి కుల సంఘాల నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ బాలరాజు పరామర్శించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే



మల్కాజిగిరి నంది పత్రిక 06: సీనియర్ పాత్రికేయులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజుకు ఇటీవల చెయ్యికి గాయమై శస్త్ర చికిత్రా అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం స్థానిక జర్నలిస్టులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కలసి పరామర్శించారు. జర్నలిస్టులకు ఏ సమస్య ఉన్న తను అండగా ఉంటానని బాలరాజుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, వెంకటేష్,మనోహర్,మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,గుండ నిరంజన్, పిట్టల శ్రీనివాస్, వినోద్ యాదవ్,పిట్టల నాగరాజు,మబ్బు,పార్థసారధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నారాయణపురం రైతుల నిరాహార దీక్షలు.



కేసముద్రం, జులై 06(నంది పత్రిక): రెవెన్యూ అధికారులు చేపట్టిన ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం నారాయణపురం గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ మండలం లోని నారాయణపురం గ్రామంలో రైతుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆరవ రోజు గ్రామంలోని రైతులు, మహిళలతో పాటు చిన్నారుల సైతం నిరాహార దీక్షలో కూర్చుని పొంగులేటి సారు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. రైతును రారాజుగా చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నారాయణపురం గ్రామ రైతుల సమస్యలకు పరిష్కారం లేదా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేయడంలో ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా రైతు ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వంలో నారాయణపురం రైతుల వ్యవసాయ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.



## ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి

**ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన శుభ సందరరేగా మంత్రి సీతక్క గారిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి ...**

**మంత్రి సీతక్క ఎలీలీణం తీర్చుకోలేను అని, నన్ను నమ్మి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నియామకం కోసం కృషి చేసిన సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు...**

**అనంతరం మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణిని శాలువాతో సత్కరించిన మంత్రి సీతక్క ...**

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జులై 6 ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కార్యాలయం నందు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి సీతక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందరమేుగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివ ృద్ధి కొరకు క ృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం రేగ కళ్యాణి కి ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అలాగే నూతనంగా ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి కి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అలాగే వారిని నిత్యం ప్రజలలో ఉంటూ, ప్రజలకు మార్కెట్ కమిటి ద్వారా చేయాల్సిన ప్రతి పని దగ్గరుండి చేపించి ప్రజల దగ్గర మంచి పేరును సంపాదించి, కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని నిలుపుకోవాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్దత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ములుగు జిల్లాలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లా వ్యాప్తంగా పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి క ృషి చేయాలని కోరుచున్నానని ఈ సందరమేుగా తెలియజేశారు ఈ సందరరేగా ములుగు మార్కెట్ కమిటి చైర్మనుగా నియమితులైన రేగ కళ్యాణి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు క ృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా క ృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధికి అహర్నిశలు పని చేసి అభివ ృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను నమ్మి నాకు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి యొక్క నియామకానికి క ృషి చేసిన మంత్రివర్యులు దనసరి సీతక్కకి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, ప్రతి విషయంలో నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు పేరు, పేరున క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే మార్కెట్ కమిటి చైర్మనుగా నా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను పరిష్కరించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ గార్లతో పాటుగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనలో భాగంగా రెండు పార్టీల నాయకులతో సమావేశం

### ములుగు డి.ఎస్.పి




ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూలై 6: ములుగు పోలీస్ స్టేషను పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా కాంగ్రెస్ పార్టీ మరియు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మండల స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో, కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీలు జూలై 7 సోమవారం రోజున తమ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమతి కోరిన విషయం తెలియజేశారు. అయితే, అదే రోజున ములుగు జిల్లాలో మంత్రివర్యుల పర్యటన ఉన్న నేపథ్యంలో, శాంతి భద్రతల ద ృష్ట్యా ఇరు పార్టీల నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని వారికి స్పష్టంగా తెలియజేయబడింది. కానీ, ఎవరైనా పోలీసు అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించిన పక్షంలో, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇరు పార్టీల నాయకులకు తెలియజేయడమైనది. ఇందులో భాగంగా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఇరు పార్టీల నాయకులను కోరడమైనది.

## మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటీలు - 2025



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జులై 6 : జాతీయ మానవ హక్కుల కమిషన్ ( ఎన్ హెచ్ ఆర్ సి ), న్యూఢిల్లీలోని మానవ హక్కులపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నదని, 2025 సంవత్సరానికి గాను 11వ ఎడిషన్ షార్ట్ ఫిల్మ్ పోటీలు ప్రకటించబడినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలకు అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చునని, మానవ హక్కులపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ల పోటీలలో పాల్గొనే వారు ఆగస్టు 31, 2025 లోగా ఎన్ హెచ్ ఆర్ సిషార్టఫిల్మ్ ఏజిమెయిల్.కమ్ కు దరఖాస్తు తో పాటు రూపొందించిన 3 నుండి 10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ పంపించాల్సి ఉంటుందని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాభై త ృతీయ బహుమతి లక్ష రూపాయలు నగదు బహుమతి ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు, కళాకారులు, ప్రజలు, ఎన్.జి.ఓలు, గ్రామ పంచాయతీలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మానవ హక్కులపై అవగాహన పెంపు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం, స ృజనాత్మకతకు గుర్తింపు లభించనుందని ఆయన పేర్కొన్నారు.

## మంత్రుల జిల్లా పర్యటనతో నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జులై 6 : ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (07/07/2025) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వాజేడు మండలం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఏపీలో దోమల నివారణ కోసం ఏఐ సాయం

ఆంధ్రప్రదేశ్‌లో దోమల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం అధునాతన సాంకేతికతను రంగంలోకి దింపుతోంది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే లక్ష్యంతో క ృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) ఆధారిత 'స్మార్ట్ మస్కిటో సర్వైలెన్స్ సిస్టమ్' (%వాపీశీూ%)ను ప్రారంభించనుంది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివ ృద్ధి శాఖ (%పీూఖణ%) ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ స్మార్ట్ విధానంలో భాగంగా, రాష్ట్రంలోని ఆరు ప్రధాన నగరాల్లో పైలట్ ప్రాజెక్టుగా 66 ప్రాంతాల్లో ఏఐ ఆధారిత సెన్సార్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతి, వాటి లింగం, సాంద్రత, ఆ ప్రాంతంలోని ఉషో?గ్రత, తేమ వంటి వివరాలను నిరంతరం గుర్తిస్తాయి. ఏదైనా ప్రాంతంలో దోమల సాంద్రత నిర్దేశిత స్థాయికి మించితే వెంటనే అధికారులకు హెచ్చరికలు పంపుతాయి. ఈ డేటా మొత్తం ఒక సెంట్రల్ సర్వర్‌కు చేరి, అక్కడి నుంచి అధికారులు రియల్ టైమ్ డాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షిస్తారు. ఈ విధానం వల్ల ప్రస్తుతం గుడ్డిగా మందులు చల్లే పద్ధతికి స్వస్తి పలికి, కేవలం అవసరమైన చోట మాత్రమే డేటా ఆధారంగా చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 16, విజయవాడలో 28, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, నెల్లూరులో 7, కర్నూలులో 6 చొప్పున మొత్తం 66 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలో ప్రారంభించనున్నారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్, డైరెక్టర్ పి. సంపత్ కుమార్ ఇటీవల ఈ టెక్నాలజీ పనితీరును సమీక్షించారు.

## షుగర్ వ్యాధితో కాలు కోల్పోయిన అభాగ్యుడికి అండగా నిలిచిన మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధులు..

మల్కాజిగిరి నంది పత్రిక 06: మల్కాజిగిరి నియోజకవర్గం , వినాయక నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 30 సంవత్సరాల వ్యక్తి అశోక్ షుగర్ వ్యాధి కారణంగా కుడి కాలు ఇనొక్షన్ కావడంతో 20 రోజుల క్రితం వైద్యులు అశోక్ కుడి కాలుని తొలగించడం జరిగింది. అశోక్ జీవనోపాధి కోల్పోయి తనకు ఆర్థిక సంక్షోభం ఏర్పడడంతో ఇల్లు గడవడానికి , వైద్యానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవసేవే మాధవ సేవ వాట్సాప్ గ్రూప్ సభ్యురాలు అయిన అనిత సదరు విషయాన్ని గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకు తెలియజేయడంతో అశోక్ పరిస్థితిని గ్రూప్ సభ్యులకు వివరించి గ్రూప్లో ఉన్న సభ్యుల తో పాటు తన చిన్ననాటి బేగాస్ హై స్కూల్ మిత్రుల సహకారంతో ఆదివారం అశోక్ నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందరరేగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాల్లోనే అశోక్ కి ఇలాంటి పరిస్థితి ఏర్పడడం బాధాకరమని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు, స్వఛరేద సంస్థ ప్రతినిధులు, మల్కాజిగిరి పురప్రజలు అశోక్ కు అండగా నిలిచి తమకు తోచిన సహాయాన్ని అందించవలసిందిగా కోరారు. ఎవరైనా అశోక్ కి సహాయం చేయదలిస్తే 9573894447 నంబర్‌కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా తమ సహాయాన్ని అందించని తెలిపారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రషీద్ , వెంకటరమణ, అనిత, జంగాల శ్రీరామ్ యాదవ్, తుపాకుల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com